## ధనాధన్ దూబే ధమాకా
నెదర్లాండ్స్‌పై భారత్ విజయం




7


# మానేరు జనత ®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

19.2.2026 గురువారం Thursday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 301 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar


సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

శుభాకాంక్షలు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

# ప్లేటులో రుచి.. పొట్టలో విషం!

## హోటల్ సంస్కృతిపై పెరుగుతున్న ఆందోళనలు



సంస్కృతికి దూరం.. రోగాలకు చేరువ

'మామూళ్ల' మత్తులో అధికారులు.. సామాన్యుడి ప్రాణాలతో చెలగాటం!

బయట మెరిసే ఏసీలు.. లోపల కుళ్ళిన పదార్థాలు! నేడు హోటల్ తిండి అనేది ఒక సామాజిక హోదాగా (Status Symbol) మారిపోయింది. కానీ, ఆ రంగుల వెనుక ఉన్న చీకటి కోణాన్ని పరిశీలిస్తే విస్తుపోయే నిజాలు బయటపడుతున్నాయి. మనం ఆకలి తీర్చుకోవడానికి వెళ్తున్నామా లేక రోగాలను కొనితెచ్చుకోవడానికి వెళ్తున్నామా? అనే ప్రశ్న ఇప్పుడు ప్రతి ఒక్కరినీ వేధిస్తోంది.

వివరాలు 5 లో



యాంసాని శివ కుమార్, ఎడిటర్ - జనత డైలీ









# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

## నెట్ జీరో స్టేట్‌గా తెలంగాణ...

### అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన
### పట్టణాభివృద్ధిలో దేశానికే ఆదర్శం
### ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**జనతా న్యూస్, ముంబయి :** గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా

మిగతా 2 లో



## రంజాన్ మత సామరస్యానికి ప్రతీక
శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# మంచిర్యాలలో ఉద్రిక్తత

### మంత్రి వివేక్ కాన్వాయ్‌పై దాడి కేసు
### మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్
### బీఆర్ఎస్ ఆందోళనతో క్యాతన్‌పల్లిలో తీవ్ర ఉద్రిక్తత

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మంత్రి వివేక్ కాన్వాయ్‌పై దాడి కేసులో మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెద్దఎత్తున బాల్క సుమన్ ఇంట్లోకి వెళ్లిన పోలీసులు.. అరెస్ట్‌కు సహకరించాలని కోరారు. ఇందుకు మాజీ ఎమ్మెల్యే ససేమిరా అనడంతో బలవంతంగా ఆయనను అరెస్ట్ చేసి పోలీస్ వ్యాన్‌లో తరలించారు.





## క్యాతన్‌పల్లిలో అసలు సమస్య బాల్క సుమనే

### తమపై దాడి చేసి కారు అద్దాలు ధ్వంసం
### కోరం లేకనే చైర్మన్ ఎన్నిక వాయిదా
### మంత్రి వివేక్ వెంకటస్వామి వివరణ

3

## క్యాతనపల్లిలో ప్రజాస్వామ్య హననం




కాంగ్రెస్ మార్క్ కబ్జా రాజకీయం
ప్రజాతీర్పును అపహాస్యం చేస్తున్న సర్కార్
ఎన్నికను శాసించడం రాజ్యాంగ విరుద్ధం
బాల్క సుమన్ అక్రమ అరెస్ట్ దుర్మార్గం
తక్షణమే గవర్నర్ జోక్యం చేసుకోవాలి
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
కాంగ్రెస్ అరాచక వైఖరికి పరాకాష్ఠ: హరీశ్

# ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్

## స్టే ఎత్తివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ

**హైదరాబాద్,ఫిబ్రవరి18 :** ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్ అయ్యింది. మున్సిపల్ ఎన్నికపై గతంలో ఉన్న స్టేను తెలంగాణ హైకోర్టు ఎత్తివేసింది. ఈసీ, కలెక్టర్ తుది నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ ఎన్నికపై రెండు రోజుల క్రితమే హైకోర్టు స్టే విధించగా.. దాన్ని ఎత్తివేస్తూ న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది. మరోవైపు ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి మిస్సింగ్‌పై హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరుగగా.. యాదగిరిని కోర్టు ముందు హాజరుపర్చారు ఇబ్రహీపట్నం పోలీసులు. అతడి స్టేట్‌మెంట్‌ను న్యాయస్థానం రికార్డ్ చేసింది. బీఆర్ఎస్ నేతలు తనను బలవంతంగా చీరాలకు తీసుకెళ్లి రిసార్ట్‌లో బంధించారని, ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు దాదాపు 12 గంటల పాటు హైదరాబాద్ మొత్తం తిప్పి చీరాలకు తీసుకెళ్లారని యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం పంచాయితీ తెలంగాణ హైకోర్టుకు చేరింది. కోర్టు ఆదేశాలతో ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరిని హైకోర్టులో హాజరుపరిచారు పోలీసులు. ఆకుల యాదగిరి కనిపించడం లేదని కుటుంబసభ్యులు.. హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. యాదగిరిని హైకోర్టు ముందు హాజరుపరచాలని రెండు రోజులు క్రితం న్యాయస్థానం ఆదేశించింది. బుధవారం కౌన్సిలర్ యాదగిరిని కోర్టులో హాజరుపర్చారు పోలీసులు. దీంతో హైకోర్టు ముందు యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఫలితాలు వెల్లడైన తర్వాత 12 గంటలపాటు హైదరాబాద్‌లో తిప్పారని.. బలవంతంగా తనను చీరాల తీసుకెళ్లారని చెప్పారు యాదగిరి. రెండు రోజులపాటు చీరాలలోని రిసార్ట్‌లో ఉంచారని తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులతో నిన్న కౌన్సిల్ మీటింగ్‌కు హాజరైనట్లు ఆకుల యాదగిరి.. కోర్టుకు తెలియజేశారు. అతని స్టేట్‌మెంట్ పూర్తి అయిన తర్వాత హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రోవైపు క్యాంపు పేరుతో తన భర్తను కిడ్నాప్ చేశారని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఆకుల యాదగిరి భార్య వసంత ఫిర్యాదు చేశారు. దీంతో యాదగిరి మిస్సింగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపీసీ 363 కింద కిడ్నాప్ కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు. ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అతని తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డిపై ఆకుల యాదగిరి భార్య అనుమానాలు వ్యక్తం చేశారు. స్టే ఎత్తివేయడంతో ఇక ఎన్నికకు లైన్ క్లియర్ అయ్యింది.

# తెలుగు రాష్ట్రాల్లో కోర్టులకు బాంబు బెదిరింపులు

## రంగంలోకి దగిన బాంబ్ స్క్వాడ్ బృందాలు

**హైదరాబాద్/అమరావతి,ఫిబ్రవరి18 :** తెలుగు రాష్ట్రాల్లోని పలు కోర్టులకు బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి, కరీంనగర్, రాజమహేంద్రవరం, అనంతపురం కోర్టులకు ఈ బెదిరింపులు వచ్చాయి. దాంతో ఆయా కోర్టుల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కోర్టుకు ఉదయం బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో కోర్టు సిబ్బంది త్రీ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. దాంతో కోర్టు ప్రాంగణంలో బాంబు, డాగ్ స్క్వాడ్‌లతో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ బాంబు కాల్ రావడంతో.. న్యాయవాదులు, కక్షిదారులను కోర్టు ప్రాంగణం నుంచి పోలీసులు బయటకు పంపేశారు. అలాగే ఈ కాల్ ఎక్కడి నుంచి వచ్చిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు కోర్టులో ఎక్కడా బాంబు ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఈ ఫోన్ కాల్ ఆకతాయి చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు అనంతపురం కోర్టుకూ ఇదే తరహా ఫోన్ కాల్ వచ్చింది. ఇక తెలంగాణలో పలు కోర్టులకు ఈ-మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు అందాయి. ఆ జాబితాలో నాంపల్లి కోర్టు సైతం ఉంది. మధ్యాహ్నం 12.05 గంటలకు కోర్టుల్లో బాంబు పేలుతుందంటూ ఈ మెయిల్‌లో అగంతకులు పేర్కొన్నారు. దాంతో కోర్టులోని సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులను బయటకు పంపి పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అలాగే కరీంనగర్ కోర్టులో సైతం తనిఖీలు కొనసాగుతున్నాయి. గతంలో సైతం ఇదే తరహాలో కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. అయితే మళ్లీ అలాగే బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. దాంతో కోర్టుల్లో బాంబు, డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయి.

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

మొదటి పేజీ తరువాయి

తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణ మైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్ర్యం÷-ర అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటి,ఐఐటెం,ఐఐఎస్‌సి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు. కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్

ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా




నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను క్యూర్,ప్యూర్, రేర్ జోన్‌లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఏకానమీగా ప్రకటించగా, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశిరచినట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి చైనా ప్లస్ 1 కు ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ తయారీ వృద్ధి గ్రీన్ ఎనర్జీ ఆధారంగా సాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ విద్యుత్ వినియోగంపై ముఖ్యమంత్రి గణాంకాలను వెల్లడించారు. రాష్ట్రం రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తోందని తెలిపారు. గత ఏడాది గరిష్ట డిమాండ్ 17,162 మెగావాట్లు నమోదైందని, ఈ ఏడాది అది 19,000 మెగావాట్లను దాటుతుందని అంచనాలున్నాయని వివరించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో గరిష్ట డిమాండ్ 34,000 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేశారు. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిలో సుమారు 24.8? లేదా దాదాపు 25? గ్రీన్ సోర్సుల నుంచే వస్తోందని తెలిపారు. దేవిధంగా, 360 కిలోమీటర్ల పొడవు గల రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం కొనసాగుతోందని, రీజినల్ రింగ్ రైల్వే ప్రణాళికలు అమలులో ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు.. ఓఆర్ఆర్, ట్రిప్ ఆర్ మధ్య ప్రాంతాన్ని ప్రధాన తయారీ జోన్‌గా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులు, ముఖ్యంగా డేటా సెంటర్లు, పరిశ్రమలు గ్రీన్ ఎనర్జీని కోరుకుంటున్నాయని తెలిపారు. తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న క్రమంలో వనరుల పెరుగుదలలో ప్రధాన భాగం గ్రీన్‌గా ఉండాలని తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ÷ుతావరణ మార్పులు, కోవిడ్ ప్రభావాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత పరిస్థితిని క్లైమేట్ ఎమర్జెన్సీగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి సృష్టి, ఉత్పత్తి , వినియోగం పెంపు కొనసాగుతూనే పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ మూడు జోన్‌లలో గ్రీన్ స్ట్రాటజీని అవలంబించిందని తెలిపారు. హైదరాబాద్ క్యూర్ ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలపై పన్నులు తొలగించడంతో దేశంలో అత్యధికంగా ఇవిల స్వీకరణ పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలోనే ఇవి తయారీ కోసం సంస్థలతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థను పర్యావరణహితంగా మార్చే దిశగా 2 లక్షలకుపైగా ఆటోరిక్షాలను రీట్రోఫిట్ చేస్తుండగా, 3,500 కంటే ఎక్కువ ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ మెట్రోను ప్రస్తుత 71 కి.మీ. నుంచి 200 కి.మీ. పైగా విస్తరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పరిశ్రమలను కోర్ అర్బన్ ప్రాంతం నుంచి పెరి అర్బన్ జోన్‌లకు తరలిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా మూసీ నది పునరుద్ధరణ, సరస్సులు, చెరువుల సంరక్షణ, వాటర్ గ్రిడ్, వనరుల నిర్వహణ ప్రణాళికలను ముఖ్యమంత్రి వివరించారు. హైడ్రా రూపంలో పర్యావరణ రక్షణకు ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో వాతావరణ ప్రమాదాలను తగ్గించి నగరాన్ని సురక్షితమైన, వేగంగా అభివృద్ధి చెందే నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. తెలంగాణను మొత్తం దేశానికి ఆదర్శంగా నిలబెట్టడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# రంజాన్ మత సామరస్యానికి ప్రతీక

## శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు ఆచరించే ఉపవాస దీక్షలు, ప్రార్థనలు ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు క్రమశిక్షణను పెంచుతాయన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని సీఎం అన్నారు. ముస్లీం సోదరులు రంజాన్ మాసం సంతోషంగా జరుపుకొని, అల్లా దీవెనలు పొందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

- యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు
- సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల నిరంతర పరిశీలన
- నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం
- సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం జరగాలి
- దేశంలో నే మోడల్ గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్,ఫిబ్రవరి18 :** రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బడ్జెట్ సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్ లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. మంత్రి అజారుద్దీన్ తో కలిసి మైనార్టీ సంక్షేమ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆలోచించి, నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సంక్షేమ శాఖకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు ఎంత తొందరగా పంపితే అంత తొందరగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబం లా కలిసిపోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ కు బయోమెట్రిక్ విధానం లేకపోతే వెంటనే అమలులోకి తీసుకురావాలని వాటిని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ బిల్డింగ్ ల పైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశమై ఏర్పాటు చేసుకోవాలని కరెంటు భారం లేకుండా చేసుకోవడమే కాదు, సోలార్ ద్వారా ఆదాయం సృష్టించుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం కొత్త మెనూ అమల్లోకి తీసుకు వచ్చాం, వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం వి నేపథ్యంలో జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి అన్ని విషయాలను పరిశీలించాలని వీలైతే ఒక రోజు రాత్రి అక్కడే బస చేయాలని గతంలోనే ఆదేశించాం, ఆ పక్రియ ఎంత మేరకు కొనసాగుతుందో సెక్రటరీలు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా పర్యవేక్షణ జరపాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వసతి గృహాల అద్యలను క్లియర్ చేస్తున్నామని తెలిపారు. హాస్టల్ బిల్డింగుల మరమ్మతు బిల్లులు ఉంటే వెంటనే పంపాలని వెనువెంటనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వరి సాగు పెద్ద ఎత్తున చేయడం, బాయిల్డ్ రైస్ ను తమిళనాడు వంటి రాష్ట్రాలు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం నేపథ్యంలో భవిష్యత్తులో రాష్ట్ర రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్న నేపథ్యంలో పంట మార్పిడికి అవకాశాలను పరిశీలించాలని నీటిపారుదల శాఖ సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచించారు. వరి స్థానంలో పామ్ ఆయిల్, పప్పు ధాన్యాలు సాగు చేస్తూ, పంట నిలువల స్టోరీ ఈ సామర్థ్యాన్ని రాష్ట్రంలో పెంచాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రభుత్వం బీసీ లకు బడ్జెట్ లో ప్రాధాన్యత కల్పిస్తుంది.. బీసీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రీన్ చానెల్ ద్వారా డైట్ / కాస్మోటిక్ ఛార్జీలు విద్యార్థులకు స్కాలర్ షిప్ లు విడుదల చేస్తుందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలు అ÷-దదెలు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంచేదని ప్రజా పాలన ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టల్ ప అ÷-దదెలు చెల్లిస్తుంది. ఈసారి బడ్జెట్ లో బీసీ లలో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి వారి ఆర్థిక వృద్ధి సాధించడానికి ప్రత్యేక పథకాలు ప్రారంభించాలని కోరడం జరిగిందనీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహా లక్ష్మి ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా జరుగుతుంది. ప్రభుత్వం మహా లక్ష్మి నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది. మహా లక్ష్మి కి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో బస్సులు సంఖ్య కూడా గణనీయంగా పెంచడం జరుగుతుంది. త్వరలోనే ఆర్టీసీ లో ప్రయాణించే మహిళలకు మహా లక్ష్మి కార్డులను ప్రతి ఇంటింటా పండగల అందించడం జరుగుతుందనీ పోను ప్రభాకర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల కోసం హైదరాబాద్ కు వచ్చి ఆర్థికంగా, ఇతరత్రా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు నియోజకవర్గ కేంద్రాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రారంభించే



ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం వివరించారు. దేశంలో, రాష్ట్రంలో అత్యుత్తమ ఉపాధ్యాయులను గుర్తించి హైదరాబాద్ నుంచి ఆ÷-లనైన్లో పాఠాలు బోధిస్తారని ఇది దేశంలోనే ఒక మోడల్ గా మారబోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్, కాచిగూడ కేంద్రంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న విలువైన స్థలాల్లో భారీ బవంతులు నిర్మించి విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు భవనాలు నిర్మించే ఆలోచనలు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. ప్రతి మూడు నెలలకు మిస్ చార్జీలు, అ÷-దదెలు క్లియర్ చేయడం అభినందనీయమని అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. ంక్షేమ వసతి గృహాలు, హాస్టల్లో మోడల్ కిచెన్లు ఏర్పాటు చేసే ఆలోచనను పరిశీలించాలని ఈ పక్రియను దశలవారీగా ప్రారంభించాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. క్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఊజీప, ఖీఖీఖీ, హైదరాబాద్- విజయవాడ, ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు, రావిర్యాల నుంచి శ్రీశైలం వరకు రహదారుల నిర్మాణం పనులు విదశలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి హడ్కో నుంచి రుణం తీసుకునేందుకు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రీ బడ్జెట్ సమావేశంలో సంతకం చేసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో, ప్రధానంగా హైదరాబాద్ కేంద్రంలో సంవత్సరం పొడుగునా కల్చరల్ యాక్టివిటీ కొనసాగేలా సినిమాటోగ్రఫీ శాఖలో ప్రణాళిక రూపొందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సంక్షేమ శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, రవాణా,రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ, సివిల్ సప్లై శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, సంక్షేమ శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ధరణి దోపిడిపై ఉక్కుపాదం

**తీగలాగితే డొంక కదిలినట్లుగా ధరణి వ్యవహారం**

**అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు.. కోడ్ ఆడిట్‌కు ఆదేశాలు**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్,ఫిబ్రవరి18 :** తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాం÷-రతి కరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని స్పష్టం చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీతో బుధవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు ధరణి పోర్టల్ సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సరిదిద్దకుండానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్ ను రూపొందించారని , భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమాచారం లభించకుండా లాగిన్‌లు డిలిట్ చేశారని, అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని ఉన్నత స్థాయి కమిటీ విచారణలో ప్రాధమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూలావాదేవీల సమాచారం లభించకుండా చేశారని ,ఫోరెన్సిక్ ఆడిట్‌లో కోడ్ ఆడిట్ నిర్వహించలేదన్న విషయం బహిర్గతమైందని, ఈ నేపథ్యంలో తక్షణమే ధరణి పోర్టల్ పై కోడ్ ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్ నిర్వహణా బాధ్యతను టెర్రాసిస్ అనే విదేశీ సంస్ధకు అప్పగించడం వల్లే సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సూచనల మేరకు ధరణి లోపాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వానికి రావలసిన స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తా మని, తప్పుచేసినవారు ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రభుత్వానికి రావలసిన ప్రతిపైసాను వసూలు చేస్తామన్నారు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో అలాంటి పొరపాట్లు జరగకుండా ఏ చిన్న లోపానికి తావులేకుండా అధికారుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా ప్రజలకు ఫ్రెండ్లీగా ఉండేలా భూభారతి పోర్టల్ ను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజల భూముల విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, ధరణి పేరుతో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలికితీస్తామని, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో నిర్వహించిన విధంగానే మిగిలిన జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ , సిఎం ఆర్ వో మందా మకరంద్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంత్, ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ డిఐజి సుభాష్, ఎస్‌బి ఎస్పీ సింధు శర్మ, సైబర్‌క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, హోంశాఖ సలహాదారు పి. శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్య సాధనలో కీలకంగా లైఫ్ సైన్సెస్

**బయో ఏషియా 2026 ముగింపు వేడుకలో మంత్రి శ్రీధర్ బాబు**




**హైదరాబాద్,ఫిబ్రవరి18 :** తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ పవర్‌హౌస్‌గా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కేవలం రెండేళ్లలోనే రూ. 73,360 కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, లక్ష ఉద్యోగాలను సృష్టించామని వివరించారు. బుధవారం హైటెక్స్ లో 'బయో ఏషియా 2026' సదస్సులో భాగంగా 'తెలంగాణ రైజింగ్ 2047: బిల్డింగ్ ఏ వరల్డ్ క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకో సిస్టం' పేరిట నిర్వహించిన ముగింపు వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతోనే ప్రజలు, నిపుణుల భాగస్వామ్యంతో 'తెలంగాణ రైజింగ్ 2047'కు శ్రీకారం చుట్టామన్నారు. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించేలా లైఫ్ సైన్సెస్ రంగం ఎకో సిస్టంను మరింత బలోపేతం చేసేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నా మన్నారు. అందులో భాగంగానే.... తెలంగాణ నెక్స్ట్ - జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ తెలంగాణ లైఫ్ సైన్సెస్ స్కూల్, 1బయో ఇంక్యూబేటర్, జీనోమ్ వ్యాలీ విస్తరణ, ఫార్మా విలేజెస్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ను మరింత బలోపేతం చేసేందుకుప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ భాగస్వామ్యం, నైపుణ్యం కలిగిన మానవ వనరుల తయారీకి శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2,000కు పైగా లైఫ్ సైన్సెస్ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, జాతీయ ఫార్మా ఉత్పత్తుల్లో మూడో వంతు, ఎగుమతుల్లో అయిదో వంతు వాటా తెలంగాణదే కావడం మనకు గర్వకారణమన్నారు. ఈ ఏడాది సదస్సులో సనోఫీ, ఒపెల్లా , వ్యాక్సిండో యానిమల్ హెల్త్, ట్రైడెన్స్, ఆర్‌ఎక్స్ ప్రొపె÷-లలెంట్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు ముందుకొచ్చాయన్నారు. బ్రిటన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, జపాన్, యూకే తదితర దేశాల నిపుణులతో లైఫ్ సైన్సెస్ రంగంలో రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లు, అనుసరించాల్సిన వ్యూహాలపై నిర్వహించిన ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశాలు తెలంగాణ బ్రాండ్ ను మరింత విశ్వవ్యాప్తం అయ్యేందుకు దోహదం చేస్తాయన్నారు. 'బయో ఎకానమీ' రంగంలో మూడో అతిపెద్ద శక్తిగా ఎదగడానికి భారత్ కు ఉన్న అవకాశాలు, తెలంగాణ పాత్రపై చర్చించి... ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసేందుకు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌తో కలిసి ప్రత్యేక చర్చా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈసారి ఫార్చ్యూన్ 500 కంపెనీల ప్రతినిధులతో పాటు దేశ విదేశాల నుంచి మొత్తం 4,394 మంది ప్రతినిధులు హాజరయ్యారన్నారు. కొత్త పెట్టుబడులు, భాగస్వామ్యాల కోసం 4వేలకు పైగా అత్యున్నత స్థాయి బిజినెస్ టూ బిజినెస్ సమావేశాలకు ఈ ఏడాది సదస్సు వేదికగా నిలిచిందన్నారు. లైఫ్ సైన్సెస్ రంగాన్ని తమ ప్రభుత్వం కేవలం వ్యాపారంగా మాత్రమే చూడటం లేదని, ఒక సామాజిక బాధ్యతగా చూస్తున్నామన్నారు. అన్ని రకాలుగా పారిశ్రామికాభివృద్ధికి అనుకూలంగా ఉన్న రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

# మంచిర్యాలలో ఉద్రిక్తత

**మంత్రి వివేక్ కాన్వాయ్‌పై దాడి కేసు**

**మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్**

**బీఆర్ఎస్ ఆందోళనతో క్యాతన్‌పల్లిలో తీవ్ర ఉద్రిక్తత**



**మంచిర్యాల,ఫిబ్రవరి18 :** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మంత్రి వివేక్ కాన్వాయ్‌పై దాడి కేసులో మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెద్దఎత్తున బాల్క సుమన్ ఇంట్లోకి వెళ్లిన పోలీసులు.. అరెస్ట్‌కు సహకరించాలని కోరారు. ఇందుకు మాజీ ఎమ్మెల్యే ససేమిరా అనడంతో బలవంతంగా ఆయనను అరెస్ట్ చేసి పోలీస్ వ్యాన్‌లో తరలించారు. అయితే బాల్క సుమన్‌ను అరెస్ట్ చేసేందుకు వచ్చిన పోలీసులను బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. కార్యకర్తల ఆందోళనల మధ్యే సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆయనను ఆస్పత్రికి తరలించారు. దీంతో క్యాతనపల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మంగళవారం ఘర్షణలు చోటుచేసుకున్నాయి. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌పై బీఆర్ఎస్ కార్యకర్తలు రాళ్లు రువ్వారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బాల్క సుమన్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలపై క్యాతనపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో మాజీ ఎమ్మెల్యేను అరెస్ట్ చేసేందుకు పోలీసులు భారీగా తరలివచ్చారు. ఆయన నివాసం చుట్టూ వందలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకుని అరెస్టును అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట, ఉద్రిక్తత నెలకొంది. చివరకు బీఆర్ఎస్ శ్రేణులను చెదరగొట్టిన పోలీసులు సుమన్‌ను అరెస్ట్ చేశారు.

## క్యాతన్‌పల్లిలో అసలు సమస్య బాల్క సుమనే

**తమపై దాడి చేసి కారు అద్దాలు ధ్వంసం**

**కోరం లేకనే చైర్మన్ ఎన్నిక వాయిదా**

**మంత్రి వివేక్ వెంకటస్వామి వివరణ**

**మంచిర్యాల,ఫిబ్రవరి18 :** బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ తీరుపై తెలంగాణ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమన్ తమపై దాడి చేసి కారు అద్దాలు ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. ఇదేం పద్ధతని.. ఈ విషయంలో బాల్క సుమన్‌ని హరీశ్‌రావు సమర్థిస్తారా అని ప్రశ్నించారు. బుధవారం క్యాతనపల్లిలో మీడియాతో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడారు. క్యాతనపల్లెలో ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. సుమన్ దౌర్జన్యం అందరూ చూశారన్నారు. సుమన్ ఆరోపణలన్నీ అబద్ధాలేనని మండిపడ్డారు. ఆయన రెచ్చగొట్టి డ్రామాలు చేస్తున్నారని ఆగ్రహించారు. మొదటిరోజు కోరం లేకపోవడంతో క్యాతనపల్లిలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికని వాయిదా వేశామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. రెండోరోజు బయటి వాళ్లు వచ్చి గొడవ చేశారని చెప్పుకొచ్చారు. అనవసర గొడవ

కారణంగా రెండోరోజు వాయిదా పడిందని అన్నారు. ఎన్నిక ప్రాసెస్‌ను తాము అడ్డుకోలేదని స్పష్టం చేశారు. బాల్కసుమన్ తమ మీద రాళ్లు విసిరారని, దాడి చేశారని ఆరోపణలు చేశారు. రెండురోజులుగా సుమన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో చెన్నూరు, క్యాతనపల్లెలో సరిగా ఎన్నికలు జరగలేదని, గుండాయిజంతో మున్సిపల్ ఎన్నికలు ఏకగ్రీవం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో అధికార దుర్వినియోగం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు క్యాంపు పెట్టుకుంటే ఎక్కడైనా తాము గొడవ చేశామా అని మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రశ్నల వర్షం కురిపించారు. తాము ఎలాంటి అధికార దుర్వినియోగం చేయలేదని



తేల్చిచెప్పారు. మంత్రి, ఎంపీ కార్లపై రాళ్లు విసరడం సరైనదైనా అని నిలదీశారు. తమపై దాడిని ఖండిస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ఇంకా అధికారంలో ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోయినా బాధలో బాల్కసుమన్ తమపై ఫ్రస్టేషన్ చూపుతున్నారని÷ర్ అయ్యారు. హరీశ్‌రావుకు ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే సుమన్ తమపై చేసిన దాడిని ఖండించాలని అన్నారు. తాము చెన్నూరులో ఏరోజు బీఆర్ఎస్‌పై దాడి చేయలేదని... ఎవరినీ అరెస్ట్ చేయలేదని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

# క్యాతనపల్లిలో ప్రజాస్వామ్య హననం

**కాంగ్రెస్ మార్క్ కబ్జా రాజకీయం**

**ప్రజాతీర్పును అపహాస్యం చేస్తున్న సర్కార్**

**ఎన్నికను శాసించడం రాజ్యాంగ విరుద్ధం**

**బాల్క సుమన్ అక్రమ అరెస్ట్ దుర్మార్గం**

**తక్షణమే గవర్నర్ జోక్యం చేసుకోవాలి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**కాంగ్రెస్ అరాచక వైఖరికి పరాకాష్ట: హరీశ్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 18 :** రాష్ట్రంలో కాంగ్రెస్ మార్క్ కబ్జా రాజకీయం నడుస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నదని మండిపడ్డారు. క్యాతనపల్లిలో ప్రజాతీర్పును అపహాస్యం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌ను అక్రమంగా అరెస్ట్ చేసి దళితనేత గొంతునొక్కుతున్నదని నిప్పులు చెరిగారు. బడుగు బలహీనవర్గాల గొంతుకగా ఉన్న దళితనేతను నోటీసు ఇవ్వకుండా, పోలీసులను ఉసిగొల్పి బందిపోటు మాదిరిగా అరెస్ట్ చేశారని, ఇది రేవంత్ సర్కార్ పిరికిపంద చర్యకు నిదర్శనమని తూర్పారబట్టారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన మంత్రి వివేక్ క్యాతనపల్లిలో ఎన్నిక ప్రక్రియను శాసిస్తూ ప్రజాతీర్పును కాలరాస్తున్నారని బుధవారం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. అక్కడ ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపిస్తూ స్పష్టమైన తీర్పు ఇచ్చారని, కానీ కాంగ్రెస్ అడ్డదారిలో గెలిచేందుకు యత్నిస్తున్నదని విమర్శించారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన రిటర్నింగ్ అధికారులు, పోలీసులు కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లో పనిచేయడం దురదృష్టకరమని వాపోయారు. వారు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజ్యాంగ విలువల పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు.

**కాంగ్రెస్‌కు ప్రైవేట్ సైన్యంలా పోలీసు యంత్రాంగం**

శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిందని కేటీఆర్ విమర్శించారు. విధినిర్వహణను పక్కనబెట్టి అధికారపార్టీకి వంతపాడటం దుర్మార్గమని ధ్వజమెత్తారు. క్యాతనపల్లిలో ప్రజాతీర్పును అపహాస్యం చేస్తూ బీఆర్ఎస్ నుంచి గెలిచిన అభ్యర్థులను కిడ్నాప్ చేయడం, అడ్డుకున్న వారిపై అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. వందల మంది ఖాకీల అండతో క్యాతనపల్లిలో మంత్రి వివేక్ అరాచకాలకు పాల్పడుతున్నారని, ఎన్నిక ప్రక్రియలో అక్రమాలపై ప్రశ్నించిన బాల్క సుమన్‌పై అక్రమ కేసులు పెట్టి వేధించడం దుర్మార్గమని ధ్వజమెత్తారు.

**దళిత కౌన్సిలర్‌పై దాడి దుర్మార్గం**

జనగామలో బీఆర్ఎస్‌కు మద్దతుగా చేతెత్తిన దళిత మహిళా కౌన్సిలర్‌పై రిటర్నింగ్ ఆఫీసర్ సాక్షిగా కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తెలంగాణ సమాజం కండ్లారా చూసిందని హరీశ్ పేర్కొన్నారు. తమ కండ్లెదుట ఒక దళిత మహిళా నాయకురాలిపై కాంగ్రెస్ నాయకులు దాడికి తెగబడితే అధికారులు, పోలీసులు కండ్లప్పగించి చోద్యం చూశారే తప్ప అడ్డుకోకపోవడం దుర్మార్గమని ఆక్షేపించారు. రక్షించాల్సిన పోలీసులు నిస్సిగ్గుగా కాంగ్రెస్ గూండాలకు కొమ్ముకాయడం కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు పతనమైపోతున్న తీరుకు నిదర్శనమని స్పష్టంచేశారు.

ఒక్క క్యాతనపల్లిలోనే కాదు తొర్రూరు, జనగామ, ఇబ్రహీంపట్నం, జహీరాబాద్ సహా హంగ్ వచ్చిన ప్రతిచోటా ప్రజాతీర్పును పరిహసిస్తూ చైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో దక్కించుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో భూములను కబ్జా చేసినట్టే, రాజకీయ పీఠాలను సైతం కబ్జా చేస్తున్నారని విరుచుకుపడ్డారు. బాల్క సుమన్‌ను భేషరతుగా విడుదల చేయాలని, ప్రజాస్వామిక వాతావరణంలో క్యాతనపల్లి చైర్మన్ ఎన్నిక జరిగేలా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ఎన్నికల సంఘంపై ఉన్నదని తేల్చిచెప్పారు. చట్టపరిధిలో చైర్మన్ ఎన్నిక జరిపించాలని డిమాండ్ చేశారు.

# ప్రారంభమైన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్

**ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి**

**33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారుల భాగస్వామ్యం**



**హైదరాబాద్,ఫిబ్రవరి18 :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న '4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026' సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ క్రీడా జ్యోతిని అందించగా, డీజీపీ దానిని వెలిగించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని క్రీడాకారులు, అధికారులు కలిసి ఆలపించగా మైదానమంతా రాష్ట్ర స్ఫూర్తితో మారుమోగింది. పోలీస్ లాంఛనాల మధ్య డీజీపీ గన్ ఫైర్ చేసి, గాలిలోకి బెలూన్లు ఎగురవేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డీజీపీ డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా కార్యక్రమానికి హాజరైన వారందరినీ అభినందించారు. ఇటీవల రాష్ట్రంలో గ్లోబల్ సమ్మిట్, అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల బందోబస్తు మరియు సమ్మక్క-సారక్క జాతర వంటి కీలక బాధ్యతలను పోలీసులు అత్యంత నిబద్ధతతో నిర్వహించారని కొనియాడారు. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. పోలీసులు వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. క్రీడలు మనలోని నాయకత్వ లక్షణాలను తట్టి లేపడం తో పాటు టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పాల్గొనే వారు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పథకాలు సాధించడం కంటే కూడా మంచి స్నేహితులను సాధించడం గొప్ప అన్నారు. మహిళా పోలీసుల ప్రాతినిధ్యం ప్రతి విభాగంలోనూ పెరగాలని, ప్రతిభతో పాటు నాయకత్వ లక్షణాలను చాటుకోవాలని సూచించారు. గెలుపోటముల కంటే క్రీడాస్ఫూర్తి, ఐక్యత మరియు పరస్పర గౌరవం ముఖ్యమని, ఇదే స్ఫూర్తిని వృత్తిలోనూ ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.

# భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం

**భారత్ ఒక గొప్ప సాంకేతిక పరివర్తన దశలో ఉందన్న సుందర్ పిచాయ్**

**దేశ భవిష్యత్తును ఏఐ నిర్దేశించబోతోందని ఉద్ఘాటన**

**ప్రధాని మోదీతో భేటీ, ఏఐపై సహకారానికి చర్చలు**

**గూగుల్ జెమినైకి భారత్ అతిపెద్ద మార్కెట్లలో ఒకటి అని వెల్లడి**

**అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌తో కలిసి విద్యార్థులకు కోడింగ్, రోబోటిక్స్**



**న్యూఢిల్లీ:** భారతదేశం ఒక గొప్ప సాంకేతిక పరివర్తనకు నాంది పలుకుతోందని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కీలక పాత్ర పోషించనుందని ఆల్ఫాబెట్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. ప్రస్తుత దశను పరివర్తన సమయంగా ఆయన అభివర్ణించారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ఇది టెక్నాలజీ, ఆవిష్కరణలు, మరియు ఏఐ విస్తృత వినియోగంతో నడిచే ఒక దశాబ్ద కాలపు మార్పుకు నాందిలా అనిపిస్తోంది" అని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా లబ్ధి పొందేందుకు భారతదేశం ప్రత్యేకమైన స్థితిలో ఉందని, అయితే ఈ అవకాశంతో పాటు గొప్ప బాధ్యత కూడా ఉ ంటుందని సుందర్ పిచాయ్ నొక్కిచెప్పారు. ఏఐ పరిశోధనలలో బలమైన పెట్టుబడులు పెట్టాలని, దాని వినియోగాన్ని అన్ని రంగాలకు విస్తరించాలని ఆయన సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ఆర్థిక వ్యవస్థలోని ప్రతి విభాగానికి ఏఐ ప్రయోజనాలు చేరేలా పునాది స్థాయి నిర్మాణం జరగాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. గత కొన్నేళ్లుగా భారత్ డిజిటల్ రంగంలో అద్భుతమైన పురోగతి సాధించిందని పిచాయ్ ప్రశంసించారు. "భారతీయ వినియోగదారులు వాయిస్ ఆధారిత, ఇమేజ్ ఆధారిత సెర్చ్‌లను ప్రపంచంలోనే అత్యధికంగా స్వీకరిస్తున్నారు. ఇది దేశ ప్రజలు కొత్త టెక్నాలజీలను ఎంత వేగంగా అందిపుచ్చుకుంటున్నారో చూపిస్తోంది," అని ఆయన తెలిపారు. గూగుల్ ఏఐ టూల్ 'జెమినై'కి భారతదేశం అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా నిలవడం, ఇక్కడి వినియోగదారులలో ఏఐ పట్ల పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా, సుందర్ పిచాయ్ ప్రధాని నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏఐ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతి, దేశంలోని ప్రతిభావంతులైన విద్యార్థులు, నిపుణులతో గూగుల్ ఎలా కలిసి పనిచేయగలదనే అంశాలపై వారు చర్చించారు. ఈ భేటీపై ప్రధాని మోదీ స్పందిస్తూ, ఏఐ రంగంలో ప్రభుత్వం, గూగుల్ మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకునే అవకాశాలపై పిచాయ్‌తో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు తెలిపారు. భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాల్సిన అవసరాన్ని కూడా పిచాయ్ ప్రస్తావించారు. పాఠశాల విద్యార్థులలో చిన్న వయసు నుంచే ఆవిష్కరణ, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్'తో కలిసి గూగుల్ పనిచేస్తోందని, తరగతి గదుల్లోకి రోబోటిక్స్, కోడింగ్‌ను తీసుకువెళు తున్నామని వివరించారు. సరైన పెట్టుబడులు, విధానాలు అమలు చేస్తే, భారతదేశ సమగ్ర అభివృద్ధికి, దీర్ఘకాలిక పరివర్తనకు ఏఐ ఒక శక్తివంతమైన సాధనంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# మక్తల్‌లో 20 నుంచి 24 వరకు సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

**తెలంగాణ రాష్ట్రం గర్వపడేలా కబడ్డీ పోటీలు నిర్వహణ**

**క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు**

**పోటీల ఏర్పాట్లపై అధికారులతో మంత్రి వాకిటి శ్రీహరి టెలికాన్ఫరెన్స్**

**హైదరాబాద్,ఫిబ్రవరి18 :** మక్తల్‌లో సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను జాతరలా నిర్వహించాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మక్తల్‌లో ఈనెల 20 నుంచి 24 వరకు నిర్వహించే కబడ్డీ పోటీల నిర్వహణపై ప్రజాప్రతినిధులు, జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా ఉ న్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎం కప్-2026లో భాగంగా మక్తల్ పట్టణంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామని, వీటిని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. కబడ్డీ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకోవాలని మంత్రి దిశానిర్ధేశర చేశారు. ఈనెల 20 నుంచి 24 వరకు కబడ్డీ పోటీలు జరుగనుండటంతో అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికారులు సీరియస్‌గా తీసుకోని పనిచేయాలని ఆదేశించారు. మక్తల్ లో నిర్వహించే కబడ్డీ పోటీలు ఇతర రాష్ట్రాలకు దిక్సూచిగా నిలిచేలా నిర్వహణ ఉండాలని అభిప్రాయపడ్డారు. అందుకోసం అతిథ్యం, స్టేడియం, ఇతర ఏర్పాట్లపై దృష్టి సారించాలని అధికారులకు మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. ఈ కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు 33 జిల్లాలనుంచి క్రీడాకారులు రానుండటంతో అన్ని ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత మనపై ఉందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. ఈ కబడ్డీ పోటీలకు ఉ మ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అతిథులుగా హాజరవుతున్నారని, వారందరిని గౌరవించుకోవాలని సూచించారు. పోలీస్, స్పోర్ట్స్, శానిటరీ, మున్సిపల్, విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడూ జిల్లా ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుంటూ కబడ్డీ పోటీలను విజయవంతానికి కృషిచేయాలని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రజాప్రతినిధులు కూడా కబడ్డీ పోటీలను సవాల్‌గా తీసుకోని అధికారులతో కలిసి ముందుకుపోవాలని మంత్రి చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా క్రీడల అధికారి, విద్యుత్, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవో అధికారులు, మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హన్మంతులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

**నగరంలో అర్హుల జాబితా తయారీ.. అసంపూర్తి 2 బిహెచ్‌కె ఇళ్ల పూర్తి**

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్,ఫిబ్రవరి18 :** హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక , రెండు పడకల గదుల ఇండ్లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల మంజూరీలో పారదర్శకతగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్ వన్ కింద 4800 మంది అర్హులైన ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు రెండు పడకల గదుల ఇల్లు నిర్మించుటకై నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎల్ టు (ఒ2) కింద హైదరాబాద్ జిల్లాలో నాలుగు లక్షల ఇరవై రెండు వేలకు పైగా దరఖాస్తులు వివిధ నియోజకవర్గాల నుండి పేద ప్రజలు అందజేశారని మంత్రి వివరించారు. హైదరాబాద్ మహానగరంలో స్థలాలు సేకరించి జీ ప్లస్ 5-10 వరకు ఇందిరమ్మ ఇల్లు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వివరించారు.. పెండింగ్ లో ఉన్న 2 బిహెచ్‌కె ఇళ్ల పనులు పూర్తి చేసి అర్హులకు అందించాలని అధికారులకు సూచించారు.ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి.. లబ్దిదారులు ఎంత మంది తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 2 బిహెచ్‌కె లబ్దిదారులకు అందించమని ఇంకా పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ,అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై శాసనసభ్యులతో కలిసి మంత్రులు సమీక్షించారు. తదుపరి హైదరాబాద్ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యుల అభిప్రాయాలను ఈ సందర్భంగా స్వీకరించి చేపట్టే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, పిడి హౌసింగ్ అశోక్ చక్రవర్తి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికల్లో 61శాతం బీసీలుగెలుపు

**తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్**

**హైదరాబాద్,ఫిబ్రవరి18 :** రాష్ట్రంలో జరిగిన పురపాలక ఎన్నికల్లో బీసీలు మొత్తంగా 61శాతంనకు పైగా గెలవటం పట్ల బీసీ కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, హర్షం వ్యక్తం చేశారు. ఈ మధ్య జరిగిన పంచాయితీ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో కూడా బీసీ అభ్యర్థులు 52.75 శాతం గెలిచిన విషయం విదితమే. మున్సిపల్ ఎన్నికల్లో, మున్సిపల్ వార్డులలో బీసీలకు 28.22శాతం , మున్సిపల్ కార్పోరేషన్‌లలో మొత్తం వార్డులలో 35.25శాతం బీసీలకు కేటాయించినా జనరల్ స్థానాలలో కూడా బీసీలు గెలిచి, మొత్తం మీద 61శాతం గెలవటం బీసీ వర్గాల ప్రజలలో పెరిగిన చైతన్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. రాబోయే జెడ్‌పిటిసి, ఎంపిటిసి, జిహెచ్ఎంసి, కార్పొరేషన్ల ఎన్నికల్లో కూడా బీసీలు అత్యధికంగా గెలుస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఒూష్ట్రంలో జరిగిన సమగ్ర సర్వేలో బీసీల సంఖ్య 56.33శాతం అని తేలగా, రాష్ట్ర ప్రభుత్వం 42శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసినా అది ఇంకా కేంద్ర ప్రభుత్వంలో పెడ్డింగ్‌లో ఉండటం, కొందరు కోర్టు కెళ్లి ఈ రిజర్వేషన్ అమలు కాకుండా చేయడం సముచితం కాదు. పంచాయతీ ఎన్నికల్లో, ఇప్పుడు జరిగిన పురపాలక ఎన్నికల్లో బీసీలు గెలిచిన స్థానాలను దష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లకు అమలు చేయడానికి అనుమతినివ్వాలని, 9వ షెడ్యూల్‌లో పెట్టాలని, అదేవిధంగా కోర్టుల్లో కేసులు వేసిన వారు కూడా వారి కేసులను ఉపసంహరించి చట్టబద్ధంగా బీసీల రిజర్వేషన్లు సాకారమయ్యే మార్గం సుగమం చేయాలని బీసీ కమిషన్ కోరుకుంటుంది.

# వనస్థలిపురంలో దారుణ ఘటన

**విడాకులు తీసుకున్న భార్యను హత్య చేసిన దుండగుడు**

**హైదరాబాద్,ఫిబ్రవరి 18 :** హైదరాబాద్ వనస్థలిపురం గ్రీన్ సిటీ కాలనీలో దారుణ ఘటన చోటు చేసుకుంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని సునీత (30)ను ఆమె మాజీ భర్త మహేష్ అత్యంత కిరాతకంగా హత్య చేయడం కలకలానికి గురిచేసింది. పోలీసులు కథనం ప్రకారం.. సునీత కొన్ని రోజుల క్రితమే మహేష్‌కు విడాకులు ఇచ్చి రెండో వివాహం చేసుకుంది. దీంతో మాజీ భర్త లేపేసేందుకు ప్లాన్ వేశాడు. దీంతో తాజాగా మహేష్ రెండు కత్తులు, పెట్రోల్ డబ్బాతో సునీత ఇంట్లోకి చొరబడ్డాడు. ముందుగా ఆమెతో వాగ్వాదానికి దిగాడు. అనంతరం కత్తులతో తీవ్రంగా గాయపరిచాడు. పూలకుండీతో తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. సునీత రక్తపు మడుగులో పడిఉండగా, మహేష్ అక్కడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించినట్టు తెలుస్తోంది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. పరారీలో ఉన్న మహేష్‌ను కొద్ది గంటల్లోనే పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. విడాకులు తీసుకుని మరో వివాహం చేసుకోవడాన్ని సహించలేకపోయిన మహేష్ ఈ హత్యకు పాల్పడ్డాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

# దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ మిలాఖత్

**తరచూ వారితో సమావేశం అవుతున్నారు**

**విదేశీ పర్యటనల్లో ఇదే జరుగుతోంది**

**కేంద్రమంత్రి కిరణ్ రిజజు సంచలన వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత , లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్‌గాంధీకి భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. విదేశీ పర్యటనల సమయంలో విపక్షనేత వేర్పాటువాదులు, మావోయిస్టులు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ లాంటి వ్యక్తులతో సమావేశమవు తున్నారని అన్నారు. దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపే ఆయన జాతీయ భద్రతకు చాలా ప్రమాదక రమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షాలు సిద్ధమవడంపై కూడా రిజిజు మాట్లాడారు. ప్రతిపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్‌గాంధీ వారి వ్యాఖ్యలతో చర్చలకు అంతరాయం కలిగిస్తారని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ ఆయనలాంటి ప్రతిపక్ష నేతను చూడలేదని రిజిజు విమర్శించారు. పార్లమెంట్ సమావేశాలు జరగనీయకూడదనే ఉద్దేశంతో కాగితాలు విసిరేయడం, నినాదాలు చేస్తూ వాకౌట్ చేయడం వంటి చిన్న పిల్లల చర్యలు చేస్తుంటారని అసహనం వ్యక్తంచేశారు. రాహుల్‌గాంధీ ఇలా సభకు అంతరాయం కలిగించడంవల్ల ప్రజల సమస్యల గురించి మాట్లాడాలనుకునే వారికి అవకాశం దక్కట్లేదని చెప్పారు. అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని, జాతీయ ప్రయోజనాలతో రాజీ పడుతోందని ఇటీవల లోక్‌సభలో రాహుల్ ఆరోపించారు. అయితే రాహుల్ తన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని బీజేపీ పార్లమెంట్ సభ్యుడు నిషికాంత్ దూబే విమర్శించారు. ఫిబ్రవరి 12న లోక్‌సభలో రాహుల్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరారు. ఈ నేపథ్యంలో రాహుల్‌పై కిరణ్ రిజిజు తాజా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# గొంతునులిమి భార్య హత్య

**ఇస్రో మాజీ ఉద్యోగి అరెస్ట్**

**బెంగళూరు :** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మాజీ ఉద్యోగి ఒకరిని బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. బెంగళూరులోని తమ అపార్ట్‌మెంట్‌లో భార్యను గొంతునులిపి హత్య చేశారనే కారణంగా ఈ అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. నిందితుడుని 65 ఏళ్ల నాగేశ్వరరావుగా గుర్తించారు. అవలహళ్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బొమ్మెలహళ్లి ఏరియాలో ఉంటున్న నాగేశ్వరరావు తన భార్య సంధ్యశ్రీని టవలుతో గొంతు నులిమి హత్య చేశారని, ఘటనా స్థలిలోనే ఆయనను కస్టడీలోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు.ప్రాథమిక సమాచారం ప్రకారం, నిందితుడు తీవ్ర మానసిక ఒత్తిడితో ఉన్నారని, చికిత్స కూడా తీసుకుంటున్నారని తెలుస్తోంది. మొదట తన భార్యను చంపి తాను కూడా చనిపోవాలని ఆయన ఎ÷-లాన్ చేశారని, ప్రస్తుతానికి వేరే ప్రధాన కారణమేదీ కనిపించడం లేదని డీసీపీ (వైట్‌ఫీల్డ్) సైదులు తెలిపారు. హత్య అనంతరం నిందితుడు అపార్ట్‌మెంట్ నుంచే ఆ సమాచారాన్ని తెలిసిన వ్యక్తికి చెప్పడంతో పోలీసులకు సమాచారం వెళ్లినట్టు తెలుస్తోంది. అవలహళ్లి పోలీసు బృందం ఘటనా స్థలికి చేరుకుని సంధ్యశ్రీ హత్యను ధ్రువీకరించింది. రావును కస్టడీలోకి తీసుకుంది. కాగా, ఈ దంపతులకు ఒక కుమార్తె ఉన్నారు. అమెరికాలో ఉంటున్న ఆమెకు పోలీసులు సమాచారం తెలియజేశారు. ఈ ఘటనను హత్య కేసుగా నమోదు చేసి విచారణ చేపట్టారు.

# దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక

**తెలంగాణలో కేఆర్ సురేశ్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీల స్థానాలు ఖాళీ**

**మార్చి 16న ఎన్నికల నిర్వహణకు ఈసి రంగం సిద్ధం**

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా 37 రాజ్యసభస్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం పది రాష్ట్రాల్లో సుమారు 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలను విడుదల చేసింది.తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఏప్రిల్ 9వ తేదీన ఆ ఇద్దరి పదవీకాలం ముగియనున్నది. ఇక మహారాష్ట్ర నుంచి అత్యధికంగా ఏడు మంది రాజ్యసభ ఎంపీలు తమ పదవీకాలాన్ని ఏప్రిల్ 2వ తేదీన పూర్తి చేసుకోనున్నారు. దీంతో ఆ రాష్ట్రానికి చెందిన ఆ ఏడు స్థానాలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఒడిశాలో నలుగురు , తమిళనాడులో ఆరుగురు, బెంగాల్‌లో అయిదుగురు, అస్సాంలో ముగ్గురు , బీహార్‌లో అయిదుగురు, చత్తీస్‌ఘడ్, హర్యానాల్లో ఇద్దరేసి, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకరి సీటు కోసం ఎన్నికలు నిర్వహించనున్నారు. 37 మంది రాజ్యసభ సభ్యులు ఏప్రిల్‌లో రిటైర్ కానున్నారని, వారి స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఎన్నికల షెడ్యూల్‌కు చెందిన నోటిఫికేషన్ ఫిబ్రవరి 26వ తేదీన రిలీజ్ చేయనున్నారు. మార్చి 5 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. మార్చి 9వ వరకు దరఖాస్తులు విత్‌డ్రా చేసుకోవచ్చు. 16వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు ఓటింగ్ జరుగుతుంది. ఆ రోజే సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు పక్రియ ఉంటుంది.

# యూట్యూబ్ వీడియో ప్లాట్‌ఫామ్‌లో సాంకేతిక సమస్య

**పలుదేశాల్లో వీడియో ప్లేకు అంతరాయం**

**న్యూఢిల్లీ :** ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ సేవల్లో అంతరాయం నెలకొంది. మంగళవారం రాత్రి నుంచి ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్ సేవలు నిలిచిపోయాయి. మెబైల్, కంప్యూటర్లలో యూట్యూబ్ ఓపెన్ చేస్తుంటే ఎర్రర్ అని చూపిస్తోంది. కొంతమందికి యూట్యూబ్ వీడియోలు లోడ్ కావడం లేదు. దీంతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అమెరికాలోనే మూడు లక్షలకు పైగా యూజర్లు డౌన్ డిటెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అవుట్‌టేజ్ ట్రాకింగ్ సైట్ డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. ఈ సమస్య మంగళవారం రాత్రి 8 గంటలకు అమెరికాలో మొదలైంది. తమ వెబ్‌సైట్‌కు అమెరికాలో 3,20,000 కంటే ఎక్కువ మంది ఫిర్యాదు చేశారు. ఇండియా నుంచి కూడా 18 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. వీడియోలు ప్లే కావడం లేదని, సెర్చ్ రిజల్ట్ కనిపించడం లేదని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. యూట్యూబ్ సాంకేతిక సమస్యలపై ఆ సంస్థ యాజమాన్యం స్పందించింది. స్ట్రీమింగ్‌లో సమస్యలు ఎదురవుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని తెలిపింది. సమస్యయ పరిష్కారం కోసం పనిచేస్తున్నామని పేర్కొంది.



# పేటులో రుచి.. పొట్టలో విషం!

## హోటల్ సంస్కృతిపై పెరుగుతున్న ఆందోళనలు




### బయట మెరిసే ఏసీలు.. లోపల కుళ్ళిన పదార్థాలు!

నేడు హోటల్ తిండి అనేది ఒక సామాజిక హోదాగా (Status Symbol) మారిపోయింది. కానీ, ఆ రంగుల వెనుక ఉన్న చీకటి కోణాన్ని పరిశీలిస్తే విస్తుపోయే నిజాలు బయటపడుతున్నాయి. మనం ఆకలి తీర్చుకోవడానికి వెళ్తున్నామా లేక రోగాలను కొనితెచ్చుకోవడానికి వెళ్తున్నామా? అనే ప్రశ్న ఇప్పుడు ప్రతి ఒక్కరినీ వేధిస్తోంది.

### మురికి బకెట్లే ముగింపు.. టిఫిన్ సెంటర్ల లో తాండవిస్తున్న అపరిశుభ్రత!

చాలా వరకు టిఫిన్ సెంటర్ల వద్ద పరిశుభ్రత అనేది అందని ద్రాక్షలా మారింది. కొన్ని హోటళ్లలో మన కళ్ల ముందే ఒకే ఒక్క మురికి నీటి బకెట్‌లో వందల ప్లేట్లను ముంచి తీస్తున్నారు. ఆ కలుషిత నీటితో కడిగిన ప్లేట్లలోనే వేడి వేడి దోసెలు, ఇడ్లీలు వడ్డిస్తుంటే మనం అమాయకంగా తింటున్నాం. ఇది కేవలం అపరిశుభ్రత కాదు.. సామూహిక హత్యాప్రయత్నం! తాగడానికి గుక్కెడు స్వచ్ఛమైన నీరు ఇవ్వలేని వీరు, నాణ్యమైన ఆహారం పెడతారని నమ్మడం మన అవివేకమే. ఒక్కో టిఫిన్ ధరను తమకిష్టం వచ్చినట్లు పెంచుతూ, అదుపు లేని ధరలతో వినియోగదారుడి నడ్డి విరుస్తున్నా ప్రశ్నించే నాథుడే కరువయ్యారు.

### నూనె మాఫియా.. విషతుల్యమైన వంటలు!

హోటళ్లలో వాడే నూనె వెనుక ఒక పెద్ద గూడుపుఠాణీ ఉంది. కేవలం హోటళ్లకు సప్లై చేయడానికే కొన్ని కల్తీ నూనె కంపెనీలు పుట్టుకొచ్చాయన్నది అతిశయోక్తి కాదు. మార్కెట్‌లో తక్కువ నాణ్యత గల పామ్ స్టీరిన్, మినరల్ ఆయిల్స్, కృత్రిమ రంగులు మరియు జంతు కొవ్వు వంటి పదార్థాలను కలిపి కల్తీ నూనెలను చలామణీ చేస్తున్న ఘటనలు బయటపడుతున్నాయి. ఒక్కసారి మరిగించిన నూనెను రంగు మారే వరకు పదే పదే వాడటం వల్ల అందులో 'కార్సినోజెనిక్' (క్యాన్సర్ కారకాలు) పుట్టుకొస్తాయి. ఫలితంగా చిన్న వయసులోనే గుండెపోటు, ఊబకాయం మన ఇళ్లలోకి ఆహ్వానం లేకుండా వస్తున్నాయి.

### కుళ్ళిన పదార్థాలు .. మసాలాల మాయాజాలం!

నెలల తరబడి ఫ్రిజ్‌లలో నిల్వ ఉన్న కూరగాయలు, చికెన్, మటన్.. దుర్వాసన వస్తున్న కూరగాయలే నేటి చాలా హోటళ్ల మెనూలో రాజసం. ఆ కుళ్ళిన వాసన బయటకు రాకుండా ఘాటైన రంగులు, మసాలాలు దట్టించి 'డెలిషియస్' అని నమ్మిస్తున్నారు. మనం తింటున్నది బిర్యానీ కాదు.. అది మన ప్రాణాలను తోడేసే 'స్లో పాయి-ుజన్'. వినియోగదారుడు ప్రశ్నించనంత కాలం ఇటువంటి హోటళ్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉంటాయి.

### మన సంస్కృతి - వంటిల్లే మన ప్రాణరక్ష!

మన వంటిల్లే మనకు మొదటి ఔషధశాల. మనం పాటించే శుచి-శుభ్రత ఏ స్టార్ హోటల్‌లోనూ ఉండదనేది నగ్న సత్యం. సంప్రదాయ వంటలే సహజ సిద్ధమైన ఔషధాలని మన పూర్వీకులు నిరూపించారు. నేడు ఫోన్ తీస్తే నిమిషాల్లో వచ్చే తిండికి బానిసలై వంటింటికి తాళం వేస్తున్నాం. తిరిగి మన మూలాలకు మళ్లాల్సిన సమయం వచ్చింది. ఇంటి వంటే మనకు శ్రీరామరక్ష!

### మిర్రర్ కిచెన్ లే పరిష్కారం!

ప్రతి హోటల్‌లో 'మిర్రర్ కిచెన్' (పారదర్శక వంటగది) ఏర్పాటు చేయాలని వినియోగదారులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. హోటల్‌లో వాడే నూనె, ఇతర ముడి సరుకుల వివరాలను డిస్ప్లే చేయాలి. ఏమాత్రం అనుమానం వచ్చినా ఫిర్యాదు చేయడానికి ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఉండాలి. ఆ ఫిర్యాదుపై అధికారులు తీసుకున్న చర్యలు ఆన్‌లైన్‌లో అందరికీ తెలిసేలా ఉండాలి. అప్పుడే పారదర్శకత పెరుగుతుంది.



### అధికారుల నిర్లక్ష్యం.. ప్రజల సొమ్ము ఎవరి పాలు?

లక్షల రూపాయల జీతాలు తీసుకుంటున్న ఫుడ్ సేఫ్టీ అధికారుల కార్యాలయాలు ఎక్కడ ఉంటాయో కూడా సామాన్యుడికి తెలియదు. కేవలం అనుమతులు ఇవ్వడానికి, ఆ నెపంతో లబ్ధి పొందడానికే ఆఫీసులు తెరుచుకుంటున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### మామూళ్ల మత్తు

హోటల్ యజమానుల నుంచి అందుతున్న నెలవారీ మామూళ్ల మత్తులో అధికారులు కళ్లుండి చూడలేని కబోదుల్లా మారారు.

### నామమాత్రపు తనిఖీలు

ఎప్పుడైనా తనిఖీలు చేసినట్లు నటిస్తే అది కేవలం పబ్లిసిటీ కోసం లేదా హెచ్చరించడానికే తప్ప, కఠిన చర్యలు తీసుకోవడానికి కాదు.

### ప్రభుత్వానికి సవాల్:

కుర్చీల్లో కూర్చుని జీతాలు తీసుకోవడమేనా మీ పని? నాణ్యత లేని హోటళ్లను సీజ్ చేసే దమ్ము అధికారులకు ఉందా? అని 'జనత డైలీ' ప్రశ్నిస్తోంది.

### ప్రభుత్వానికి 'వినియోగదారుల తరుపున డిమాండ్లు:

QR Code విధానం: ప్రతి హోటల్ బిల్లు/మెనూ కార్డుపై ఫుడ్ సేఫ్టీ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ తప్పనిసరి చేయాలి.

CCTV డిస్ప్లే: కిచెన్ లోపల ఏం జరుగుతుందో కస్టమర్లకు కనిపించేలా డైనింగ్ హాల్‌లో సీసీ కెమెరా డిస్ప్లే ఏర్పాటు చేయాలి.

హెల్త్ గ్రేడింగ్: శుచి, శుభ్రత ఆధారంగా హోటళ్లకు ఏ, బీ, సీ గ్రేడ్లు ఇచ్చి, ఆ కార్డును హోటల్ ముందు ప్రదర్శించాలి.

కఠిన చర్యలు: నిబంధనలు ఉల్లంఘించే హోటళ్ల లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేయాలి.

### ముగింపు:

అధికారులు తమ బాధ్యతను విస్మరిస్తే ప్రజాక్షేత్రంలో గట్టి సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ప్రజలే.. హోటల్ అపరిశుభ్రతను నిలదీయాలి. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. వంటిల్లే మన వైద్యశాల - ఆరోగ్యమే మహాభాగ్యం!



యాంసాని శివ కుమార్
ఎడిటర్, జనత డైలీ

# ధనాధన్ దూబే ధమాకా

## అర్ధసెంచరీతో విజృంభణ

## రాణించిన వరుణ్ చక్రవర్తి

## నెదర్లాండ్స్‌పై భారత్ విజయం





అహ్మదాబాద్: ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ వరుస విజయాల జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. ఇప్పటికే సూపర్-8 బెర్తు దక్కించుకున్న సూర్యకుమార్ యాదవ్ సేన తమ ఆఖరి లీగ్ పోరులో అదరగొట్టింది. బుధవారం మొతెరా స్టేడియంలో జరిగిన గ్రూపు-ఏ మ్యాచ్‌లో టీమ్ఇండియా 17 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తద్వారా టీ20 ప్రపంచకప్‌లో తమ వరుస విజయాల రికార్డును 12కు పెంచుకుంది.

తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమ్ఇండియా..శివమ్ దూబే(31 బంతుల్లో 66, 4ఫోర్లు, 6సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీతో నిర్ణీత 20 ఓవర్లలో 193/6 స్కోరు చేసింది. టాపార్డర్ బ్యాటర్లు అభిషేక్‌శర్మ(0) మరోమారు విఫలమైన వేళ మిడిల్‌లో దూబేతో పాటు హార్దిక్‌పాండ్యా(21 బంతుల్లో 30, 3 సిక్స్‌లు) రాణించడంతో భారత్ పోరాడే స్కోరు అందుకుంది. వాన్‌బీక్(3/56), ఆర్యన్ దత్(2/19) రాణించారు. లక్ష్యఛేదనలో నెదర్లాండ్స్ అద్భుత పోరాటపటిమ కనబరిచింది.

టీమ్ఇండియా బౌలింగ్ దాడిని సమర్థంగా నిలువరిస్తూ 194 పరుగుల ఛేదనలో 7 వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. బాస్ డీ లిడె(33), లియాన్ కాచెట్(26) తుదికంటా పోరాడారు. వరుణ్ చక్రవర్తి(3/14) మూడు వికెట్లు తీయగా, బ్యాట్‌తో అదరగొట్టిన దూబే (2/35) బంతితోనూ ఆకట్టుకున్నాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించిన దూబేకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఈనెల 21 నుంచి సూపర్-8 పోరు మొదలుకానుంది. తమ తొలి పోరులో 22న దక్షిణాఫ్రికాతో భారత్ తలపడనుంది.

### దూబే దంచగా:

టీమ్ఇండియా మరోమారు స్పిన్ బౌలింగ్‌లో ఘోరంగా తడబడింది. టాస్ గెలిచిన కెప్టెన్ సూర్యకుమార్ మరో ఆలోచన లేకుండా బ్యాటింగ్ వైపు మొగ్గుచూపాడు. మెగాటోర్నీ ముందు వరకు ప్రత్యర్థులకు దడపుట్టేలా బ్యాటింగ్ చేసిన అభిషేక్‌శర్మ ముచ్చటగా మూడోసారి సున్నా చుట్టాడు. భారత సంతతి స్పిన్నర్ ఆర్యన్ దత్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే భారీ షాట్ ఆడబోయిన అభిషేక్ పరుగుల ఖాతా తెరువకుండానే నిరాశగా వెనుదిరిగాడు.

దీంతో స్కోరుబోర్డుపై పరుగులు చేరకముందే టీమ్ఇండియా..అభిషేక్ వికెట్ కోల్పోయింది. ఈ తరుణంలో ఇన్‌ఫామ్ బ్యాటర్ ఇషాన్ కిషన్(18), హైదరాబాదీ తిలక్‌వర్మ(31) దూకుడుగా ఆడే ప్రయత్నం చేశారు. వాన్ బీక్ బౌలింగ్‌లో స్ట్రయిట్ సిక్స్‌తో తిలక్ తన ఉద్దేశమేంటో చెప్పకనే చెప్పాడు. మరో ఎండ్‌లో ఇషాన్ కూడా చెలరేగడంతో పరుగుల రాక మొదలైంది. ఇన్నింగ్స్ గాడిలో పడిందనుకున్న తరుణంలో బంతిపై నియంత్రణ కోల్పోయిన ఇషాన్ బ్యాట్‌తో వికెట్లను గిరాటేశాడు.

దీంతో పవర్‌ప్లే ముగిసే సరికి టీమ్ఇండియా 2 వికెట్లు కోల్పోయి 51 పరుగులు చేసింది. తిలక్‌కు కెప్టెన్ సూర్యకుమార్ జత కలిశాడు. వీరిద్దరు ఆచితూచి ఆడుతూ సింగిల్స్‌తో స్ట్రయిక్ రొటేట్ చేశారు. బౌలింగ్ మార్పుగా వచ్చిన వాన్‌బీక్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడబోయిన తిలక్..బౌండరీ వద్ద వాండర్ మెర్వ్ సూపర్ క్యాచ్‌తో మూడో వెనుదిరుగడంతో 30 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత వచ్చిన దూబే క్రీజులో కుదురుకునేందుకు సమయం తీసుకుని ఆ తర్వాత తనదైన శైలిలో బ్యాటు ఝులిపించాడు. మందకోడిగా సాగుతున్న ఇన్నింగ్స్‌ను భారీ సిక్స్‌లతో ఉషారు తెప్పించాడు. తన ట్రేడ్‌మార్క్ షాట్లతో విరుచుకుపడుతూ 25 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. సూర్య ఔటైనా..హార్దిక్‌తో కలిసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఒక దశలో కనీసం 160 స్కోరు అయినా దాటుతుందా అన్న అంచనాలను తలకిందులు చేస్తూ టీమ్ఇండియాకు భారీ స్కోరు అందించడంతో కీలకమయ్యాడు. వాన్ బీక్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌తో ఐదో వికెట్‌కు 76 పరుగుల భాగస్వామ్యం ముగిసింది.

### డచ్ పోరాటం వృథా:

లక్ష్యఛేదనలో డచ్ టీమ్ అద్భుత పోరాట పటిమ ప్రదర్శించింది. మెగాటోర్నీలో ఆఖరి మ్యాచ్ ఆడిన నెదర్లాండ్స్..ఒక రకంగా భారత్‌కు దీటైన పోటీనిచ్చింది. టీమ్ఇండియా బౌలింగ్‌కు పరీక్ష పెడుతూ కండ్లు చెదిరే రీతిలో షాట్లు ఆడింది. ఓపెనర్లు లెవిట్(24), మ్యాక్స్ వో డౌడ్(20) ఒకింత మెరుగైన శుభారంభాన్ని అందించారు.

అయితే మిస్టరీ స్పిన్నర్ వరుణ్ ఎంట్రీతో ఇన్నింగ్స్ స్వరూపం మారిపోయింది. వరుణ్ బౌలింగ్‌ను అంచనా వేయలేకపోయిన డచ్ బ్యాటర్లు వికెట్లు సమర్పించుకున్నారు. అకెర్‌మన్(23), ఆర్యన్‌దత్(0)ను వరుస బంతుల్లో ఔట్ చేసిన వరుణ్..టీమ్ఇండియాను పోటీలోకి తీసుకొచ్చాడు. టోర్నీలో సూపర్-8 మ్యాచ్‌లను దృష్టిలో పెట్టుకుని కెప్టెన్ సూర్య పలు ప్రయోగాలు చేశాడు. దూబేను బౌలింగ్ దించగా డచ్ బ్యాటర్లు అంతే దీటుగా సమాధానమిచ్చారు. దూబేకు తోడు హార్దిక్, సుందర్ పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. ఆఖర్లో విజయానికి దగ్గరికి వచ్చిన డచ్ టీమ్ లక్ష్యాన్ని అందుకోలేకపోయింది.

### సంక్షిప్త స్కోర్లు

భారత్: 20 ఓవర్లలో 193/6(దూబే 66, తిలక్‌వర్మ 31, వాన్ బీక్ 3/56, ఆర్యన్ 2/19), నెదర్లాండ్స్: 20 ఓవర్లలో 176/7(బాస్ డీలిడె 33, లియాన్ కాచెట్ 26, వరుణ్ 3/14, దూబే 2/35)

# సఫారీలు ఘనంగా..



న్యూఢిల్లీ: టీ20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా తమ గ్రూపు ప్రస్థానాన్ని అజేయంగా ముగించింది. బుధవారం జరిగిన పోరులో సఫారీలు 6 వికెట్ల తేడాతో యూఏఈపై ఘన విజయం సాధించింది. అవకాశాలను అనుకూలంగా మలుచుకుంటూ కార్బన్ బాశ్(3/12), నోకియా(2/28) ధాటికి యూఏఈ 20 ఓవర్లలో 122/6 స్కోరు చేసింది. అలీషాన్ షరాఫ్(45) ఒక్కడే ఫర్వాలేదనిపించగా, మిగతావారు పూర్తిగా తేలిపోయారు. 38 బంతుల్లో 5ఫోర్లు, ఒక సిక్స్‌తో ఆకట్టుకున్న అలీషాన్ రెండు సార్లు ఔటయ్యే ప్రమాదం నుంచి బయటపడ్డాడు. మ్యాచ్ మొత్తంగా సఫారీ ఫీల్డర్లు నాలుగు క్యాచ్‌లు విడిచిపెట్టి యూఏఈ బ్యాటర్లకు చాన్స్ ఇచ్చారు. స్వల్ప లక్ష్యాన్ని సఫారీలు 13.2 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 123 పరుగులు చేసింది. బ్రెవిస్(36), రికల్టన్(30) దూకుడుగా ఆడారు. ఓపెనర్లు మార్క్రమ్(28), డికాక్(14) జట్టుకు మెరుగైన శుభారంభాన్ని అందించారు. కెప్టెన్ మార్క్రమ్.ర.యూఏఈ బౌలర్లపై విరుచుకుపడ్డాడు.బ్రెవిస్, రికల్టన్ ఇన్నింగ్స్‌ను గాడిలో పడేశారు. ఈ ఇద్దరు కలిసి మూడో వికెట్‌కు 49 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

# ఫర్హాన్ సూపర్ సెంచరీ

## సూపర్-8కు పాకిస్థాన్



కొలంబో: సూపర్-8కు అర్హత సాధించాలంటే తప్పక గెలువాల్సిన పరిస్థితుల్లో పాక్ సమష్టి ప్రదర్శనతో ఆకట్టుకుంది. బుధవారం నమీబియాతో జరిగిన పోరులో పాక్ 102 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. పాక్ ఓపెనర్ ఫర్హాన్(58 బంతుల్లో 100 నాటౌట్, 11ఫోర్లు, 4సిక్స్‌లు) సూపర్ సెంచరీతో చెలరేగిన వేళ 20 ఓవర్లలో 199/3 స్కోరు చేసింది. మరో ఓపెనర్ అయూబ్(14) నిరాశపరిచినా ఫర్హాన్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో పాక్‌కు భారీ స్కోరు అందించడంలో కీలకమయ్యాడు. పసలేని నమీబియా బౌలింగ్‌ను సులువుగా ఎదుర్కొంటూ సాధికారిక ఇన్నింగ్స్ నిర్మించాడు. 57 బంతుల్లో సెంచరీ ఖాతాలో వేసుకున్న ఫర్హాన్.నాలుగో వికెట్‌కు షాదాబ్‌ఖాన్(36నాటౌట్ )తో కలిసి 81 పరుగుల అజేయ భాగస్వామ్యాలు నెలకొల్పాడు. ఛేదనలో నమీబియా..ఉస్మాన్ తారీఖ్(4/16), షాదాబ్‌ఖాన్(3/19) ధాటికి 17.3 ఓవర్లలో 97 పరుగులకు కుప్పకూలింది.

# అక్రిడేషన్లు పొందడంలో జర్నలిస్టుల ఇబ్బందులు తొలగించాలి: డబ్ల్యూజేఐ వినతి



ఖమ్మం, ఫిబ్రవరి 17:,జనతా న్యూస్ :
తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన మీడియా అక్రిడేషన్ నిబంధనలు--2025లో ఉన్న కొన్ని పరిమితులు జిల్లాల్లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డులు పొందడంలో ఇబ్బందులు కలిగిస్తున్నాయని, వాటికి తక్షణ సవరణలు చేయాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా ప్రతినిధులు కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.ఎస్.రావు, జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో-కన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాసరావు, ఎం.ఏ. అన్సార్ పాషా, అమరనేని రామకృష్ణ, ఖమ్మం నియోజకవర్గ కన్వీనర్ కె.కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు జాబిశెట్టి కుటుంబరావు, బొడ్డుపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. చిన్న పత్రికలు, డెస్క్ జర్నలిస్టులు, ఇండిపెండెంట్ మరియు డిజిటల్ మీడియా ప్రతినిధులు, కేబుల్ టీవీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. 2 వేల నుండి 15 వేల సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు జిల్లా కేంద్రాల్లో అక్రిడేషన్ కార్డులు లేకపోవడం, 15 వేల నుంచి 25 వేల సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు ఒక్క జర్నలిస్టుకే కార్డు ఇవ్వడం, ఫోటోగ్రాఫర్‌లకు కార్డులు లేకపోవడం వంటి అంశాలు సమస్యాత్మకంగా మారాయని పేర్కొన్నారు. 25 వేల నుంచి 75 వేల సర్క్యులేషన్ ఉన్న పత్రికల్లో కూడా ఒక జర్నలిస్టు, ఒక ఫోటోగ్రాఫర్‌కే కార్డులు ఇవ్వడం సరిపోదని తెలిపారు. ఫీల్డ్, డెస్క్ జర్నలిస్టులకు సరిపడా కార్డులు పెంచాలని, క్రైమ్, స్పోర్ట్స్, కల్చరల్, ఎడ్యుకేషన్ వంటి విభాగాల్లో పనిచేసే జర్నలిస్టులకు కూడా అక్రిడేషన్ ఇవ్వాలని కోరారు. డెస్క్ జర్నలిస్టులందరికీ కార్డులు ఇవ్వాలని, మహిళా జర్నలిస్టుల కోటా నిండని చోట మిగిలిన కార్డులను డెస్క్ జర్నలిస్టులకు ఇవ్వాలని, నిబంధనల్లో ఉన్న "మాండేట్" పదాన్ని తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఇండిపెండెంట్ జర్నలిస్టులకు విధించిన కఠిన నిబంధనలను సడలించాలని, డిజిటల్ మీడియా జర్నలిస్టులకు యూనిక్ విజిటర్స్ పరిమితిని తగ్గించాలని సూచించారు. కేబుల్ టీవీ జర్నలిస్టులకు ప్రస్తుతం ఉన్న మూడు కార్డుల పరిమితిని నాలుగుకు పెంచాలని కూడా కోరారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి తన పరిధిలో ఉన్న అంశాలను పరిష్కరించడంతో పాటు, మిగతా విషయాలను సంబంధిత శాఖలకు పంపించాలని కలెక్టర్‌ను కోరారు.

# స్వచ్ఛందంగా బస్ షెల్టర్ల నిర్మాణం

## ముందుకు వచ్చిన ముదిమాణిక్యం యువకుడు జెరిపోతుల రాజు



చిగురుమామిడి, జనత న్యూస్: మండలంలోని ముదిమాణిక్యం, రామంచ గ్రామాల్లో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను చూసి ముదిమాణిక్యం గ్రామానికి చెందిన జెరిపోతుల రాజు అనే యువకుడు చలించిపోయారు.ఎండలో, వానలో నీడ లేక ప్రయాణికులు పడుతున్న అవస్థలను గమనించిన ఆయన, తన స్వంత ఖర్చులతో రెండు గ్రామాల్లో బస్ షెల్టర్లను నిర్మించేందుకు ముందుకు వచ్చి సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ఈ విషయమై రాజు బుధవారం ఆయా గ్రామాల సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలను అందజేశారు.బస్ షెల్టర్ల నిర్మాణానికి తగిన స్థలాన్ని కేటాయించి అనుమతులు ఇస్తే, వెంటనే పనులు ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా, గ్రామాల అభివృద్ధిలో భాగస్వామి కావాలనుకుంటున్న రాజు చొరవను స్థానిక ప్రజలు హర్షిస్తున్నారు. ప్రజా సౌకర్యం కోసం యువత ఇలా ముందుకు రావడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## 'విధాత' చిత్ర పోస్టర్ ఆవిష్కరణ

**సామాజిక స్ఫూర్తినిచ్చే చిత్రాలను ఆదరించాలి**

**హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్మన్ దండి లక్ష్మి**



హుస్నాబాద్ జనత న్యూస్: సమాజంలోని అన్యాయాలను ఎదిరిస్తూ, పేదలు, బలహీన వర్గాల పక్షాన నిలబడే ఒక యోధుడి కథాంశంతో తెరకెక్కిన 'విధాత' చిత్రం అందరినీ ఆలోచింపజేస్తుందని హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్మన్ దండి లక్ష్మి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో 'తెలుగు వెలుగు సాహితీ వేదిక' ఆధ్వర్యంలో ఈ చిత్ర పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దండి లక్ష్మి మాట్లాడుతూ.. కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా స్వచ్ఛంద సేవ జాతీయ అధ్యక్షులు, డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ఈ చిత్రాన్ని నిర్మించారని తెలిపారు. ప్రేక్షకుల్లో స్ఫూర్తిని నింపే ఇలాంటి చిన్న చిత్రాలకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే థియేటర్లలో విడుదల కానున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు, మీడియా మిత్రులు ఆదరించి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ చిత్తారి పద్మ రవీందర్, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ బొలిశెట్టి శివయ్య, కౌన్సిలర్లు వాల సుప్రజ, గాదపాక రవీందర్, స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పందిళ్ల శంకర్, తెలుగు వెలుగు సాహితీ వేదిక అధ్యక్షులు పోలోజు రాజ్‌కుమార్, కళాకారుడు నాదమునుల రామారావు, గాయకుడు చిట్టి దేవేందర్ రెడ్డి, రచయిత వేముల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఇబ్బందులు రానీయొద్దు

**ఎంపీడీవో విజయ్ కుమార్**



చిగురుమామిడి,జనత న్యూస్:వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపట్టాలని చిగురుమామిడి ఎంపీడీవో విజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఆయన అధికారుల బృందంతో కలిసి పర్యటించి నీటి వనరులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మిషన్ భగీరథ పైపులైన్ల స్థితిగతులను, రక్షిత మంచినీటి ట్యాంకులను, బావులను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మంచినీటి ట్యాంకుల వద్ద ఉన్న గేట్ వాల్వ్‌లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, ఎక్కడైనా పైపులైన్లు లీకేజీలు ఉ ంటే గుర్తించి నీరు వృథా కాకుండా అరికట్టాలని సూచించారు. ఎండలు ముదిరినప్పుడు ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్, ఉప సర్పంచ్ బింగి రాజేంద్రప్రసాద్, మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ జ్ఞానేశ్వరి, పంచాయతీరాజ్ ఏఈ నిరంజన్ రెడ్డి, కార్యదర్శి అమృత వర్షిని పాల్గొన్నారు. వీరితో పాటు వార్డు సభ్యులు గుడాల ఉమా, కనగండ్ల సునీలు, శనిగరం రాజయ్య, బింగి మాధవి, రెడ్డి అయిలయ్య, నూర్ మహమ్మద్, కారోబార్ బింగి గణేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ కుడుతాడి బాపురావు**



హుస్నాబాద్,జనత న్యూస్: రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం జాప్యం చేయడం తగదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కో కన్వీనర్ కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. బుధవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఫెడరేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సత్తు మహిపాల్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాపురావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరి రెండేళ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో పురోగతి లేకపోవడం విచారకరమన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు జర్నలిస్టులను వంచించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే రీతిన కాలయాపన చేస్తోందని విమర్శించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న విలేకరుల జీవన స్థితిగతులు అత్యంత దయనీయంగా మారుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్.ఎన్.ఐ గుర్తింపు ఉన్న పత్రికల్లో పని చేసే జర్నలిస్టులందరికీ పాత జీవో నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. అలాగే జర్నలిస్టులందరికీ తక్షణమే హెల్త్ కార్డులు జారీ చేయడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఫెడరేషన్‌లో నూతనంగా చేరిన సభ్యులకు ఆయన సభ్యత్వ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్తు మహిపాల్ రెడ్డి, నాయకులు మహమ్మద్ ఖుద్రత్ అలీ, జాతీయ కౌన్సిల్ సభ్యులు వరియోగుల మురళీధర్ స్వామి,జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల రాజు, డివిజన్ అధ్యక్షులు గుర్రపు శ్రీను, జానవేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులు అప్పులపాలు కాకండి

**ఐదు లక్షల్లో ఇండ్లు పూర్తయ్యేలా చూడండి**

**మార్చిలోగా లక్ష ఇండ్ల గృహప్రవేశమే లక్ష్యం**

**ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించండి**

**ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన హౌసింగ్ ఎండీ గౌతమ్**



తిమ్మాపూర్, జనతా న్యూస్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణంకు ఖర్చులు అధికంగా చేసి అప్పులపాలు కావద్దని తెలంగాణ రాష్ట్ర హౌజింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట, కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలోని అల్గునూర్ లో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులు, అధికారులతో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపుల విషయాన్ని అడిగి తెల్సుకున్నారు. మంజూరైన ఇండ్లు, పూర్తయిన, నిర్మాణంలో ఉన్న ఇండ్లు, ప్రారంభంకాని ఇండ్ల సంఖ్యను అడిగి తెల్సుకుని వాటికి గల కారణాలను అడిగి తెల్సుకున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి అవుతున్న ఖర్చును అడిగి తెల్సుకున్నారు. కొందరు అధిక ఖర్చు చేస్తుండడంతో వాటి విషయంలో ఆయన స్పందించి అధికారులకు సూచనలు, సలహాలు అందించారు. స్లాబ్ ని తగ్గించి ఖర్చులు తక్కువ అయ్యేలా ఇంజినీర్లు, హౌజింగ్ అధికారులు లబ్ధిదారులకు సూచనలు చేయాలని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిదులకు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ఇండ్ల నిర్మాణంలో తక్కువ ఖర్చు అయ్యేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని హౌజింగ్ పీడీకి సూచించారు. ఇండ్లు ప్రారంభం కాకపోవడంపై ఆయన మాట్లాడుతూ తప్పకుండా ఇండ్లు ప్రారంభమయ్యేలా చూడాలని లేనిపక్షంలో వాటిని రద్దు చేసి ఇతరులకు మంజూరి చేయాలని ఆదేశించారు. వీలైతే పిల్లర్లు లేకుండా ఇండ్లు నిర్మించుకుంటే ఖర్చు తగ్గుతుందని, గోడల మేరకే స్లాబ్ నిర్మించుకోవాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు. మెటీరియల్ తక్కువ ధరకు వచ్చేలా చూడాలని తెలిపారు. ఎలాంటి సమస్యలున్నా తప్పకుండా వాటిని ఆయా స్థాయిల్లో పరిష్కరించాలని, లేనిపక్షంలో తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. గతంలో నిర్మించిన ఇండ్లకు సంబంధించి బిల్లులు ఎత్తారని, తమకు తెలియదని, తమకు ఇళ్లు మంజూరు కావడం లేదని, ఇళ్లు ఇవ్వాలని ఎల్లమ్మ అనే వృద్ధురాలు ఆయన కాళ్ల మీద పడి వేడుకొన్నది. వీటిపై పరిశీలిస్తామని ఎండీ లబ్ధిదారులకు తెలిపారు. అనతంరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మార్చి వరకు లక్ష ఇండ్ల గృహ ప్రవేశం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. ఇండ్ల బిల్లుల చెల్లింపుల విషయంలో లబ్ధిదారులు సంతృప్తిగా ఉన్నారని, రానున్న రోజుల్లో కేవలం పదిహేను రోజుల్లో బిల్లులు చెల్లింపులు జరిగేలా చూస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో ఇండ్ల నిర్మాణ పురోగతిపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. బేసిమెంట్ స్థాయిలో ఉన్న ఇండ్లకు మంజూరి ఇచ్చే విషయంలో ప్రభుత్వం జీవో వచ్చిన తరువాత ప్రకటన చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడి, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, హౌజింగ్ పీడీ శ్రీనివాస్, ఎస్ఈ ఈశ్వరయ్య, తిమ్మాపూర్ తహశీల్దార్ శ్రీనివాస రెడ్డి, ఎంపీడీవో రాజీవ్ మల్హోత్ర, హౌజింగ్ డీఈఈ వెంకటరమణ, ప్రవీణ్, ఏఈలు మహేందర్, సాయి శ్రీజ, సర్పంచ్ ఎలుక అనిల్, మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉప సర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా పరీక్షలతోనే విద్యార్థుల్లో పోటీతత్వం

**హుస్నాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మి**



హుస్నాబాద్,జనత న్యూస్: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, వారిలో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు ప్రతిభా పరీక్షలు ఎంతగానో దోహదపడతాయని హుస్నాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మి పేర్కొన్నారు. ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో బుధవారం హుస్నాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర)లో హుస్నాబాద్, అక్కన్నపేట మండల స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ చిత్తారి పద్మతో కలిసి ఆమె మాట్లాడారు. సైన్స్ టాలెంట్ పరీక్షలు విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంచి, ఉన్నత చదువుల్లో రాణించడానికి తోడ్పడతాయని తెలిపారు. విద్యార్థులు జిల్లా స్థాయిలోనూ ప్రతిభ చాటి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పట్టణ సమగ్ర అభివృద్ధికి నూతన పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. అనంతరం హుస్నాబాద్ ఎంఈఓ బండారు మనీలా, ప్రధానోపాధ్యాయులు వాసుదేవారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పిస్తున్న డిజిటల్ విద్య వంటి వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఖాన్ అకాడమీ వంటి వేదికల ద్వారా ప్రసారమయ్యే వీడియోలను నిత్యం వీక్షిస్తూ శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

**జిల్లా స్థాయికి ఎంపికైన వారు...**

అక్కన్నపేట మండలం నుండి అంతకపేట జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు బి.హర్షవర్ధన్, ఇ.భువనకృతి, కట్కూరు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని బి.మనోజ్ఞ జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అలాగే హుస్నాబాద్ మండలం నుండి మోడల్ స్కూల్ విద్యార్థి కె.ఆశ్రిత్ సాయి, పోతారం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ఎం.రుచిక, హుస్నాబాద్ కేజీబీవీ విద్యార్థిని ఏ.సాహితి ఎంపికైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డీఆర్పీ నరసింహారెడ్డి, భౌతిక రసాయన శాస్త్ర ఫోరం బాధ్యులు కండెం శ్రీనివాస్, చింతకింది శ్రీనివాస్, మహేందర్, మార్కండేయ, వెంకటరమణారెడ్డి, కౌన్సిలర్లు వరప్రసాద్, రజిత, స్వరూప, సైన్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 8వ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా

**ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన కార్పోరేటర్ మల్లేశం**



తిమ్మాపూర్, జనతా న్యూస్ : కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలోని అల్గునూర్ 8వ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన కార్పోరేటర్ కాల్వ మల్లేశం తెలిపారు. అల్గునూర్ లో ఆయన విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. వాడవాడలా తిరుగుతూ ఆయన ఇంటింటా ఓటర్లను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అల్గునూర్ చౌరస్తాలో మల్లేశంకు భారీ క్రేన్ల సాయంతో పూల దండలు వేసి అభినందించారు. వాడవాడలా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఆయన అభిమానులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. మల్లేశంను శాలువాలతో సన్మానిస్తూ అభినందనలు తెలిపారు. విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ తాము గతంలో అల్గునూర్ కి పని చేసినట్లు, అల్గునూర్ లో మల్లేశంను ఆశీర్వదించిన ప్రతీ ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మళ్లీ కేసిఆర్ సీఎం అయిన తరువాత అభివృద్ధి చేసి అల్గునూర్ ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ అల్గునూర్ డివిజన్ అభివృద్ధి విషయంలో తాను ముందుండి పని చేస్తానని, సమస్యలుంటే తప్పకుండా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఓటు వేసిన ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయన గెలుపు కోసం కృషి చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తోపాటు కేటీఆర్ కి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రాంకిషన్ రావుకు, మండల నాయకుల రావుల రమేష్, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, స్వామి రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని తెలిపారు. విజయోత్సవ ర్యాలీలో డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రవీందర్ సింగ్, మాధవి, ప్రేమలతా, జయశ్రీ నాయకులు చల్ల హరిశంకర్, రావుల రమేష్, స్వామి రెడ్డి, సల్ల మహేందర్, పాశం అశోక్ రెడ్డి, చిల్ల పర్శరాములు, సిరిసిల్ల అంజయ్య, దాసం కమలాకర్, అంజి యాదవ్, బుర్ర చంద్రమౌళి పాల్గొన్నారు.

# కమనీయం.. రమణీయం.. శివ కల్యాణం



తిమ్మాపూర్, జనతా న్యూస్ తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండీ కాలనీలోని శ్రీ గిరిజా మృత్యుంజయ మహా దేవాలయంలో శివ పార్వతుల కల్యాణం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. వెంకటేశ్వర దేవాలయం ఆవరణలోని కల్యాణ మండపంలో గిరిజా మృత్యుంజయుల కల్యాణము గిరిజా గోశాల ట్రస్టు వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ వేద మూర్తులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు పురుషోత్తమాచార్యులు మంత్రోచ్చరణల మధ్య కమనీయంగా... రమనీయంగా జరిగింది. ఉదయం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రతినిదులు వొంటేల రవీందర్ రెడ్డి, పోలు కిషన్ తోపాటు సభ్యులు పట్టు వస్త్రాలను, మంచి ముత్యాల తలంబ్రాలను గిరిజా మృత్యుంజయుల కళ్యాణానికి సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ చల్ల మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు, ఆర్థిక కార్యదర్శులు బాలకిషన్ రావు, బట్టు కరుణాకర్ ల సహకారంతో కళ్యాణ ఘట్టాన్ని ఘనంగా నిర్వహించారు. కణ్యా దాతలుగా పలువురు దంపతులు పాల్గొనగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించారు. మహేశ్వర శర్మ ప్రవచనాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఆయన భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. కళ్యాణం అనంతరం దైవ దర్శనం చేసుకున్న భఖ్తులు ఓడి బియ్యం సమర్పించారు. అన్నీఏర్పాట్లను చేసిన ఆలయ కమిటీ ప్రతినిధులు దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జిఓస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, టింగో అధ్యక్షుడు గంగరపు రమేష్, ఆలయ కమిటీ ప్రతినిధులు చల్ల మోహన్ రెడ్డి, సంగెం లక్ష్మణ్ రావు, వొంటెల రవీందర్ రెడ్డి, పోలు కిషన్, గజవెల్లి బాలకిషన్ రావు, బట్టు కర్ణాకర్, హర్మీందర్ సింగ్, రామస్వామి, రాజయ్య, వెంకటా చారి, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నాకు శక్తి..ప్రేణ అన్నీ సురేఖయే

## భార్య పుట్టిన రోజు చిరు ఎమోషనల్ పోస్ట్



మెగాస్టార్ చిరంజీవి తన సతీమణి సురేఖ పుట్టినరోజు మరియు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్‌ను పంచుకున్నారు. తన సినీ ప్రయాణంలోనే కాకుండా, జీవిత ప్రయాణంలోనూ తనకు అండగా నిలిచిన సురేఖపై తనకున్న అపారమైన ప్రేమాభిమానాలను ఆయన ఈ సందర్భంగా చాటుకున్నారు. 1980 ఫిబ్రవరి 20న వివాహం చేసుకున్న ఈ జంట త్వరలోనే 46వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకోనుండగా, సురేఖ తన విజయాల వెనుక ఉన్న అసలు శక్తి అని చిరంజీవి కొనియాడారు. తన ప్రతి అడుగులో వెంట నడిచిన సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె తమ కుటుంబానికి కేంద్రబిందువని, అందరినీ ప్రేమానురాగాలతో ఒక్కటిగా ఉంచే శక్తి ఆమెకే ఉందని చిరంజీవి పేర్కొన్నారు. తన కుటుంబ సభ్యులను సొంతవారిగా భావించి, తల్లిదండ్రులకు కన్నకూతురిగా మారిపోయిన తీరును ఆయన గుర్తు చేసుకున్నారు. తన సక్సెస్ గురించి ఎవరైనా అడిగితే అది కేవలం తన టాలెంట్ వల్లనో, కష్టం వల్లనో వచ్చినది కాదని, అది పూర్తిగా సురేఖ వల్లే సాధ్యమైందని చిరంజీవి స్పష్టం చేశారు. ఇంటి బాధ్యతలన్నింటినీ ఆమె భుజాన వేసుకోవడం వల్లే తాను ఎటువంటి ఆందోళన లేకుండా వృత్తిపై దృష్టి పెట్టగలిగానని, ఏ సంక్షోభంలోనైనా తమను కలిపి ఉంచే బలం ఆమె అని ఆయన ఎమోషనల్ అయ్యారు. 'నేను ఈ రోజు ఇలా ఉన్నానంటే దానికి కారణం నువ్వే' అంటూ తన మనసులోని మాటను హృద్యంగా పంచుకున్న ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. మెగా అభిమానులు, సినీ ప్రముఖులు సురేఖ కొణిదెల గారికి పెద్ద ఎత్తున పుట్టినరోజు మరియు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



# మీరా జాస్మిన్ టాలీవుడ్ లో సెకెండ్ ఇన్నింగ్స్!

కేరళ కుట్టి మీరాజాస్మిన్ తెలుగు ప్రేక్షకులకు పరిచయం అసవరం లేని పేరు. తెలుగులో నటించింది కొన్ని సినిమాలే? వాటితోనే తనదైన ముద్ర వేసింది. అమ్మడు అందం, అభినయంతో ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. -అమ్మాయి బాగుంది- ,- గుడుంబా శంకర్-, - భద్ర-, - రారాజు-, -మహారథి-, -గోరింటాకు- లాంటి చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరించింది. తెలుగు సినిమాలతో పాటు పేర్లలల్ గా కన్నడ, తమిళ, మలయాళ భాషలో కూడా సినిమాలు చేసింది. అమ్మడు ఎక్కువగా మాతృ భాషకు ప్రాధన్యత ఇచ్చి పనిచేసింది. తెలుగులో చివరిగా స్వాగ్ అనే చిత్రంలో నటించింది. వాస్తవానికి 2013 తర్వాత కేవలం రెండు తెలుగు సినిమాల్లోనే నటించింది. అవి ఆశించిన ఫలితాలు సాధించలేదు. అటుపై 2014లో ధాంపత్య జీవితంలో కి అడుగు పెట్టింది. దీంతో తెలుగు సినిమాలకు పర్తిగా దూరమైంది. అప్పటి నుంచి ఇతర భాషల్లోనే బిజీగా కొనసాగింది. ప్రస్తుతం మాలీవుడ్, శాండిల్ వుడ్ లో ఎక్కువ సినిమాలు చేస్తోంది. అయితే తాజాగా మీరాజాస్మిన్ మళ్లీ టాలీవుడ్ లో కంబ్యాక్ అయ్యే ప్రయత్నాలు చేస్తోంది. వేర్వేరు భాషల్లో సెకెండ్ ఇన్నింగ్స్ కొనసాగిస్తోన్న నేపథ్యంలో తెలుగులో మళ్లీ ఎందుకు పని చేయకూడదు అన్న ఆలోచన నుంచి అమ్మడు ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. గతంలో ఉన్న పాత పరిచయాలతో టాలీవుడ్ మేనేజర్లకు టచ్ లో కి వెళ్తోందని తెలిసింది. మీరాజాస్మిన్ వయసు 44 ఏళ్లు. కీలక పాత్రలటకు..క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మంచి అవకాశాలు వస్తాయి. అంతకంటే ముందే సీనియర్ హీరోలకు పర్ఫెక్ట్ ఛాయిస్ గానూ చెప్పొచ్చు. చిరంజీవి, బాలయ్య, వెంకటేష్, నాగార్జున లాంటి స్టార్లకు మ్యాచ్ అవుతుంది. ఆ నలుగురు హీరోలకు హీరోయిన్ల సమస్య ఎప్పుడూ ఉంటుంది. కాబట్టి మేకర్స్ సీనియర్లకు జోడీగా ఎంపిక చేయొచ్చు. వీరితో మీరాజాస్మిన్ నటించింది లేదు. తర్వాత తరం స్టార్లతోనే సినిమాలు చేసింది. ఈనేపథ్యంలో సీనియర్ల సరసన ఫ్రెష్ అప్పిరియన్స్ ఇస్తోంది. ప్రస్తుతం మాలీవుడ్, కన్నడలో కూడా సీనియర్ హీరోల చిత్రాల్లోనే నటిస్తోంది. మోహన్ లాల్ హీరోగా నటిస్తోన్న 366 చిత్రంలో ఈ భామే హీరోయిన్ గా నటిస్తోంది. ఇందులో ఆమె నైసీ అనే పాత్రలో మోహన్ లాల్ కు భార్య గా నటిస్తోంది. దాదాపు 13 ఏళ్ల తర్వాత వీరిద్దరూ కలిసి నటించడం మరో ఇంట్రెస్టింగ్ విషయం. లాల్ నటించిన గత సినిమాల్లోనూ మీరాజాస్మిన్ నటించింది. అయితే అవి పూర్తి స్థాయి పాత్రలు కాదు. మీరాజాస్మిన్ నటిగా ఎదిగే క్రమంలో వచ్చిన అవకాశాలు అవన్నీ. తాజా అవకాశం పట్ల అమ్మడు ఎంతో సంతోషంగా ఉంది.



# ది కేరళ స్టోరీ సీక్వెల్.. ట్రైలర్ విడుదల

## సంచలనం సృష్టిస్తున్న ట్రైలర్

2023లో బాక్సాఫీస్ వద్ద వివాదాలు సృష్టించిన 'ది కేరళ స్టోరీ' చిత్రానికి సీక్వెల్‌గా 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 27న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో, తాజాగా చిత్ర యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేయగా.. ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో పెను దుమారం రేపుతోంది. మొదటి భాగం కంటే ఈ సీక్వెల్ మరింత వివాదాస్పదంగా, అత్యంత తీవ్రమైన అంశాలతో రూపొందినట్లు ట్రైలర్ చూస్తుంటే స్పష్టమవుతోంది. రాబోయే 25 ఏళ్లలో భారత్ ఇస్లామిక్ రాజ్యంగా మారుతుంది అనే వివాదాస్పద డైలాగ్‌తో ఈ ట్రైలర్ ప్రారంభంకాగా.. ఈసారి దర్శకుడు కామాఖ్య నారాయణ్ సింగ్ కథను కేవలం కేరళకే పరిమితం చేయకుండా.. రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్నట్లు చెబుతున్న బలవంతపు మత మార్పిడిలు, లవ్ జిహాద్ వంటి అంశాలను ఇందులో చూపించారు. నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించిన ఈ చిత్రంలో గతంలో నటించిన అదా శర్మ స్థానంలో ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రలు పోషించారు. మత మార్పిడికి నిరాకరించిన యువతులను చిత్రహింసలకు గురిచేయడం, బలవంతంగా గొడ్డు మాంసం తినిపించడం వంటి కఠినమైన దృశ్యాలను మేకర్స్ ఈ ట్రైలర్‌లో పొందుపరిచారు. అయితే ఈ ట్రైలర్‌పై కేరళ నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ముఖ్యంగా బలవంతంగా గొడ్డు మాంసం తినిపించే సన్నివేశంపై వారు మండిపడుతున్నారు. కేరళలో బీఫ్‌ను అందరూ ఇష్టంగా తింటారని, ఎవరికీ బలవంతంగా తినిపించాల్సిన అవసరం లేదని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు, ఈ సినిమా సమాజంలోని చేదు నిజాలను ధైర్యంగా చూపిస్తోందని మరికొందరు సమర్థిస్తున్నారు.



# కనకవతి బాలీవుడ్‌లో బ్యాక్ టూ బ్యాక్!

రుక్మిణీ వసంత్ సౌత్ ఇండస్ట్రీలో మారుమ్రోగుతోన్న పేరు ఇది. -కాంతార చాప్టర్ వన్- లో కనకవతి పాత్రతో అమ్మడు ఊహించని రేంజ్ లో కనెక్ట్ అయింది. అందం, అభినయంతో తెలుగు ఆడియన్స్ కు మరింత దగ్గరైంది. అంతేనా వరుసగా పాన్ ఇండియా చిత్రాలకు కమిట్ అవుతూ అంతకంతకు సంచలనం అవుతోంది. రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తోన్న -టాక్సిక్- లో అమ్మడు కీలక పాత్ర పోషిస్తోంది. అలాగే యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తోన్న మరో పాన్ ఇండియా చిత్రం -డ్రాగన్- లోనూ ఛాన్స్ అందుకుంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తోన్నఈ యాక్షన్ థ్రిల్లర్ పై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు. మరిన్ని కొత్త ప్రాజెక్ట్ లు అందుకుంటుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. టాలీవుడ్ సీనియర్ హీరోలకు అమ్మడు పర్ఫెక్ట్ ఛాయిస్ గా నెట్టింట వైరల్ అవుతోంది. తెలుగులో ఒక్క సినిమా కూడా చేయకుండా ఓరేంజ్ లో పాపులారిటీ సంపాదించింది. స్ట్రెయిట్ చిత్రంతో హిట్ అందుకుంటే రెట్టింపు క్రేజ్ తో దూసుకుపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదే ఊపులో రుక్మిణీ బాలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతోంది. కార్తీక్ ఆర్యన్ హీరోగా -కిల్- ఫేం నిఖిల్ నగేష్ ఓ చిత్రం తెరకెక్కించడానికి రెడీ అవుతున్నారు. ఇందులో కార్తీక్ కి జోడీగా రుక్మిణీ వసంత్ ను తీసు కుంటున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇదొక ఇంటెన్స్ యాక్షన్ రొమాంటిక్ డ్రామాగా రూపొందుతుంది. టి సిరీస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. వాస్తవానికి ఇదే చిత్రంలో హీరోయిన్ గా అలియాభట్ ను తీసుకోవాలనుకున్నారు. ఆమె తో డిస్కషన్ కూడా జరిగింది. కానీ అలియా బిజీ షెడ్యూల్ కారణంగా నో చెప్పింది. దీంతో బాలీవుడ్ హీరోయిన్లు అందర్నీ పక్కన బెట్టి సౌత్ భామ వైపు చూసారు. అలా రుక్మిణికి ఛాన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. అంతేనే ఈ ప్రాజెక్ట్ ప్రపోజల్ దశలో ఉండగానే -ప్రళయ్- ఓ జోంబీ చిత్రంలోనూ ఛాన్స్ అందుకుందనే వార్త వైరల్ గా మారింది. రణ వీర్ సింగ్ కథానాయకుడిగా జై మెహతా దర్శకత్వంలో ఈ చిత్రానికి సంబంధించి ప్రణాళిక సిద్ధమవుతోంది. ఇందులోనూ హీరోయిన్ గా రుక్మిణీ వసంత్ అయితే బాగుంటుందని భావిస్తున్నారుట. ఈ ఛాన్స్ గనుక రుక్మిణీ అందుకోగలిగితే అమ్మడి కెరీర్ కు మరో టర్నింగ్ పాయింట్ గా నిలుస్తుంది. ప్రస్తుతం బాలీవుడ్ హీరోల్లో రణవీర్ సింగ్ టాప్ లో కొనసాగుతున్నాడు. -ధురంధర్- విజయంతో అతడి రేంజ్ రెట్టింపు అయిన క్రమంలో అతడితో నటించడానికి ఎంతో మంది బాలీవుడ్ భామలు పోటీ పడుతున్నారు. ఇందులో సీనియర్ భామలు కూడా ఉన్నారు. వారెవరికీ రాని గొప్ప అవకాశం రుక్మిణీ వసంత్ కి వస్తున్నట్లే.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com